వసంతకుసుమాకరం
మధుమేహాలు, కాలేయపుపుళ్లు, గ్రహణి కుంభవ్యాధులకు అమృతము.
నిశాళులకు: కడుపునొప్పి, కాలేయము వాపు బడి ప్రభావాలు గలవి. 1 తులా రు 25/-
పూర్ణ చంద్రోదయ మకరధ్వజము
క్షయ, శ్వాసకాసలు, మేహ ఉదరరోగములు, బంగారము కలిసియున్నది. 1 తులా రు 20/-
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.

ఆంధ్రపత్రిక

3/7/14

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 85 SATURDAY 26th JUNE 1948 } వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ఆరోగ్య మందిరము
బెజవాడ
ఇచ్చట రోగులు వివసించుటకు సౌకర్యము గలదు. శ్రీ విశ్వగ్రన్థ కారుడు ఆదమల లక్ష్మీ పతిగారు ముద్రణముండి వచ్చు ఈ నెల 26-వ తేదీ మొదలు 31 వ తేదీవరకు బెజవాడలో నుండి, రోగులకు సలహా ఇచ్చెదరు.
బెజవాడ. 20-6-48. | మేనేజరు, సర్వదేవమైత్రీనము, గవర్నుపేట.

అగ్రరాజ్యచతుష్టయ బెర్లిన్ పాలక మితి 'కొమందత్తురా' విచ్ఛిత్తి

పాశ్చాత్య మిత్రమండలి ఆక్రమిత నగర ప్రాంతములపై రష్యా దిగ్బంధన

సోవియట్ ఎత్తులకు మిత్రమండలి ఎదురెత్తు

లండన్, జూన్ 25: పాశ్చాత్య మిత్రమండలి, సోవియట్ రష్యా, ప్రస్తుతం బెర్లిన్ నగరములో సాగుచున్న ప్రతిష్ఠంభన నివారణకు ఉద్దేశించి ఎత్తుకొంటున్న చర్యలకు ప్రతిచర్యగా బెర్లిన్ పాలక కొమందత్తురా ఎనమిగా ఏకమొత్తమిదిగా ఏమీ కాలేదని, కీలక విషయాలకు కారణం పాశ్చాత్య మిత్రమండలి తాత్కాలికమేనని, సోవియట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకొలోవ్స్కీ ప్రకటించెను. బెర్లిన్‌లో ప్రస్తుతం ప్రత్యేకపరిస్థితి నెలకొనియున్నదని ఈ ప్రకటనలో నిర్వచించబడెను.

జర్మనీలో, సమావేశమగుచున్న 8 తూర్పు ఐరోపా రాజ్యముల విదేశాంగ మంత్రులు, జర్మనీనుండి విదేశీ ఆక్రమణ సైన్యములు పైకి పోలుటకు వీలుగా, జర్మనీ సంధి ఒడంబడికను తయారుచేయవలెనని కోరిరి.

రష్యన్ ప్రదేశ సంగమణి సంస్కరణలు, సోవియట్ ఆక్రమిత జర్మనీని కమ్యూనిస్టు ప్రాంతముగ తయారుచేయుటలో అంతిమ ధ్యేయమని అమెరికన్ ఉద్యోగి వల్లడించెను. పాశ్చాత్య మిత్రమండలి ఆక్రమిత బెర్లిన్‌లో, జర్మన్లు తమ పాతమార్కులను కొత్తమార్కులలోకి మార్చుకొనుట యీ ఉపమానంనుంచీ ప్రారంభమగును. దీనితో బెర్లిన్ నగరము, ప్రాక్ పాశ్చాత్యులను రెండు విభిన్న కరెన్సీ ప్రాంతములుగా చీలిపోవుట పూర్తి అగును.

బెర్లిన్‌లో సోవియట్ అధికారులు, పాశ్చాత్య మిత్రమండలి ఆక్రమిత నగర ప్రాంతములకు విద్యుచ్ఛక్తి సరఫరాను బందుచేసిరి. హెల్మ్‌స్టెడ్ బెర్లిన్ పైకి రష్యన్ మూసివేసిరి. తూర్పు జర్మనీనుంచి, బెర్లిన్ కొరకు కొత్త పోలు, జాగ్రత్త పరిశీలనను గూడా రష్యన్ నిన్నటినుంచి నిలిపివేసిరి.

రష్యా యెత్తులకు ఎదురెత్తులు వేయుటకై, బ్రిటిష్ అధికారి మిలిటరీ గవర్నర్ గ్లాడ్విన్ రాత్రి క్రిస్టకాలము సమావేశమై చర్చించిరి.

రుహ్ ప్రాంతమునుండి సోవియట్ ఆక్రమిత తూర్పు జర్మనీకి బొగ్గు ఉక్కు ఎగుమతులు బంధు చేయబడినవని, బెర్లిన్ హెల్మ్‌స్టెడ్ కైవ్వేను సోవియట్ అధికారులు తెరచేరకూ, తూర్పు జర్మనీకి ఎగుమతులు ఉండవని, బ్రిటిష్ ఉద్యోగి యొకడు ఖచ్చితముగా చెప్పెను.

"మేము బెర్లిన్‌ను వదలిపెట్టేది లేదు. యుద్ధంలో తప్ప మరెవారైనా, సోవియట్లు మమ్మల్ని బెర్లిన్‌నుంచి తరిమివేయలేరు" అని అమెరికన్ మిలిటరీ గవర్నర్ జనరల్ లూసియస్ క్లే పత్రికా విలేకరులతో చెప్పెను. తమ సేనాదళాలతో లూసియస్ క్లే సమావేశ సంగ్రామణలు జరుపుచున్నాడు.

స్లావ్ రాజ్యాల ప్రతీకార

లండన్, జూన్ 24: సోవియటు విదేశాంగమంత్రి మాలటోవ్ ఆగ్రాతీత ద్రోహ

(2-వ పేజీ చూడుడు)

"నైజాంపైకి సేనలను నడిపేముందు పరిస్థితిని సాకల్యంగా ఆలోచించాలి"

ఉద్రేకంకూడదని నెహ్రూ హెచ్చరిక

నైజాం సంస్థానం భారతదేశంలో అంతర్భాగం గాకతప్పదని విశ్వాసం

లక్నో, జూన్ 24: ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి రాత్రి లక్నోలో జరిగిన ఒక మహాజన సమావేశమందు ఉపన్యసించుచూ, హైదరాబాదు కాశ్మీరు సంస్థానములయెడ భారత ప్రభుత్వం అనుసరించుచున్న విధానములను ఉద్విగ్నముగా మంచి పట్టుదలతో సమర్థించెను.

"దేశంలో బాహ్యతారాహిత్యమైన కొన్ని వర్గము లేవో తమ నోటికి వచ్చినట్లు విమర్శలు చేయుచున్నవి. కేంద్రప్రభుత్వం ముందు సేనుక లాలోచించుకొనకుండా ఏ చర్యకు దిగదు. ప్రభుత్వమును ఊరకపట్టి తప్పనోవన ముందుకు తోయ్యడం ఎవ్వరికీ సాధ్యము కాదని నేను విస్పష్టపరచ గోరుచున్నాను. హైదరాబాదుయొక్క వైస్రాయి స్థితిని బట్టి అది స్వతంత్రముగా నిలువజాలదని విస్పష్టము. హైదరాబాదు సంస్థానమును భారతదేశములో అంతర్భాగముగా పరిగణించక తప్పదు. హైదరాబాదు సంస్థానము ఉన్నచోటునుంచి తప్పించుకొని ఎక్కడికి పారిపోలేదు" అని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించెను.

సమావేశమునకు లక్షమందికి పైగా ప్రజలు హాజరైనారు. మూకక్రమణ యంత్రములు చెడిపోవుటచేత ఉపన్యాసమును మధ్యలో ఆపుటకు ఆపవలసివచ్చెను. నెహ్రూమాటలు వినవలసినదిగా మనవిచేయగానే, ఆ విశాలప్రేక్షకులలో దాదాపు పదివేలమంది జనం యాదృచ్ఛికంగా ఒక్కసారిగా సముద్ర తరంగంవలె ఉవ్వెత్తునలేచి, వేదికపైకి తోసుకొనివచ్చారు. మొదలుపెట్టిన వేదికమీద పండిట్ నెహ్రూ, పండిట్ పంత్, బాబు పురుషోత్తమదాస్ టాండన్ ప్రభృతులు ఆసీనులై ఉండిరి. కొంతసేపు అంతా అల్లకల్లోలం అయిపోయింది. కాని కాంగ్రెసు నాయకులు, ఆజన సముద్రం లో జోరబడి క్రమశిక్షణతో ప్రవర్తించవలసిందని సానుభావయంగా వారికి పదేపదే విన్నవించుట చేసినమ్మట, సంక్షోభక్రమం గాడిగడ్డలాని మళ్లీ త్వరలోనే శాంతిపర్వ కింది.

రాయబారములు మళ్లీ ప్రారంభించడం అసంభవం

ఇండియా హైదరాబాదుల మధ్య ఇటీవల జరిగిన రాయబారముల వైఫల్యమును గూర్చి ప్రస్తావించుచూ, నెహ్రూ ఇట్లు అనెను:—"హైదరాబాదుతో మళ్లీ ఇప్పుడు

(2-వ పేజీ చూడుడు)

భారతప్రభుత్వం తో తిరిగి నైజాంప్రతినిధుల సంప్రదింపులు?

నవాబు, లాయక్‌అలీలతో ఏజెంట్ జనరల్ జెయిన్ యార్‌జంగ్ సమాలోచనలు

హైదరాబాదు, జూన్ 24: సమాలోచనలకై యిప్పుడు వచ్చియుండిన నవాబ్ జెయిన్ యార్‌జంగ్ బహదూర్, (మధ్యప్రదేశంనుంచి హైదరాబాదు ఏజంటు జనరలు) నెహ్రూ కోసీలాల రాజధానులలో అధికారులను ఎవరెవరినో సంప్రదించి మాట్లాడెను. సంభాషణలు ఒక గంటపైగా జరిగెను. సంభాషణ సమయమున ప్రధాని మిస్టర్ లాయక్ అలీ కూడ నుండిరి. గత రెండు రోజులలో నిజాం ఏజంటు జనరలు ప్రధాన మంత్రిని చాలాసార్లు కలుసుకొని మాట్లాడెను. నూతన భారత సమస్యలు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారితోను, భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారితోను తాను గావించినట్లుగా నవాబు, ప్రధానికి ఎరుకపరిచెనని తెలియుచున్నది.

నవాబు జెయిన్ యార్‌జంగ్ హైదరాబాదు వచ్చుటకు అర్థిక వర్గములవారు ప్రాముఖ్య మొసంగుచున్నారు. ఇండియా హైదరాబాదు ప్రతినిధులమధ్య రాబోవు సమావేశమును, 10 రోజులలో తిరిగి రాయబారములు ప్రారంభమగునని వారు చెప్పుచున్నారు. నవాబ్ జెయిన్ యార్‌జంగ్ రేపు ఢిల్లీకి తిరిగివస్తాడు.

ఇండియా-హైదరాబాదు రాయబారములు తిరిగి ప్రారంభము కానున్నవని సిందుర్లోలనుండి యిచ్చట వ్యాపించియున్న వదంతి నిజమా కాదా అను విషయమును తెలుపు అధికార వర్గములవారు నిరాకరించిరి. నిజాం రాజాలీ మధ్యవర్తివారలు నడిచినవని తేలిచ్చుట తెలిసెను.

పోలాపూరు, జూన్ 24: హైదరాబాదు, బొంబాయిరాష్ట్ర సరిహద్దు గ్రామములలో పంచారము చేయుటకు స్వాంటుఆఫ్ ఇండియా సాయుధ అశ్వికుడు పండిత్ హృదయనాథ్ కుంజ్రూ నిన్న నిక్కడకు వచ్చివారు.

భారతపతాకను కాపాడిన వృద్ధుడు

ఔరంగాబాద్ జిల్లాలో సంఘటన

నాగపూరు, జూన్ 24: ఔరంగాబాద్ జిల్లా (నైజాం) లోని యూర్లా అను హిందూగ్రామంపై నిజాకాట్లు పంతెత్తి తమ మూకలు అంపాటు ప్రదేశం అక్కడి భారత పతాకమును తొలగించబోగా వారిని ఒక ముసలమ్మ ఎదుర్కొని ప్రాణములను సైతము లెక్కచేయక తిరిగివెళ్లనీయక రక్షించినది. ఇంతలోగా కిసాన్ దళములు వచ్చి రజాకార్లను తరిమివేసెను. ఆ ముసలమ్మ ఆ గ్రామోద్యోగి అయిన భవేరావ్ లిమియాజీ తల్లి.

గుండాలనుండి తమ్ము రక్షించుకొనుటకు గాను అనేక నైజాంగ్రామములందలి హిందు ఇట్టి కిసాన్ దళములను విడ్డించుకొనుచున్నారని వార్తలు వచ్చుచున్నవి.

ప్రాథమిక విద్యావ్యాప్తి

నూరరాసు, జూన్ 25: ఎలిమెంటరి విద్యావిధాన వ్యాప్తి, విద్యాసంస్థల పరిపాలన సంస్కరణలను మొదలగు విషయాలను విచారణచేసి నివేదికను అందిచేయుటకు క్యాబినెటు ఉపసంఘ మొకటి నియమింపబడునని తెలుస్తున్నది.

'సరిహద్దు రాష్ట్రాలు ప్రభుత్వపు బెదిరింపులకు భయపడరు'

వాస్తవ స్వాతంత్ర్యంకోసం యథాప్రకారం పోరాడుతా మని ఖాన్‌సాహెబ్ హెచ్చరిక

పెషావర్, జూన్ 28: అవిభక్తభారత దేశంలో సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గ ప్రధాని గౌరవనీయ డా॥ ఖాన్ సాహెబ్ ఈ వేళ యుద్ధానికి ప్రెసు విలేకరితో మాట్లాడుతూ, ఆశేరా, మాపార్టీ సరిహద్దురాష్ట్ర ప్రభుత్వపు బెదిరింపులకు గురియగుటము. చిరప్రజానీకానికి నిజమైన స్వాతంత్ర్యం లభింపచేయుటాని, వనకేమీ బ్రిటిష్ ప్రభుత్వంతో ఎట్లా పోరాడామో, అదే పట్టుదలతో ఇప్పుడుకూడా ప్రజలక్షేమానికై పాటుపడుతునే ఉంటాము," అని అన్నాడు.

"నేనూ, నా సోదరుడు గఫార్ ఖానూ, పాకిస్థాన్ శాసనసభలలోనూ, బయటకూడా అనేకసార్లు ఈ విషయాన్ని స్పష్టం చేశాము. మా మాతృభూమి అయిన పాకిస్థాన్ ఉన్నతిస్థితిని పొందడానికి మేమెప్పుడూ పాటుపడుతూ ఉంటాము. మేము ఎప్పుడేవిధంగా చేసినా సద్భావమూ, నిర్మాణాత్మకమూఅయిన విమర్శనే చేస్తాము," అని కూడా ఆయన వివరించాడు.

డా॥ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గం ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యోత్సవాల్లో పాల్గొనకపోవడం, పాకిస్థాన్ విధేయతా ప్రమాణాన్ని చేయనందువలనా, పాకిస్థాన్ గవర్నర్ జనరల్, దానిని బర్తరఫ్ చేశాడని సరిహద్దుప్రధాని కయూంఖాన్ చేసిన ప్రకటనను ఖండిస్తూ, డా॥ ఖాన్ సాహెబ్ ఈ కింది ప్రకటన చేసినాడు.

"ఈ సందర్భంలో యథార్థ విషయము ఇది: ఆగస్టు 15 వ తేదీకి ముందునుంచే నా మంత్రివర్గంచేత రాజీనామా పెట్టించి మని కాయిదేఆజాం జిన్నా అప్పటి గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్‌ను అనేక సార్లు బలవంతపెట్టాడు. కాని మౌంట్‌బాటన్ అంగీకరించలేదు. ఈ విధానకుముందు సరిహద్దు గవర్నర్‌గా ఉన్న ఫ్రాంక్ ఓస్బార్న్ కాలో, నా రాజీనామా పెట్టటమో, లేక తీరుతప్పుతున్న మంత్రివర్గంలో చేర్చుకోమనో చేయవలెనని నన్ను నేకసార్లు అడిగాడు. కాని చట్టబద్ధంగా కొద్దవధిలోని అత్యధిక సంఖ్యాకుల చేత ప్రధానిగా ఎన్నుకోబడినందునను ఆయనకోరికను నిరాకరించాను. అప్పుడు కాయిదే ఆజాం జిన్నా నా మంత్రివర్గాన్ని తొలగించమని తిరిగి మౌంట్‌బాటన్‌ను కోరినాడు.

అప్పుడు ఈ విషయం ఇండియామంత్రికి ప్రతిపాదించ బడినది. కాని అధిక సంఖ్యాకుల ఆమోదంగల నా మంత్రివర్గాన్ని తొలగించటం చట్టవిరుద్ధమనిచెప్పి, ఇండియామంత్రి నిరాకరించాడు. ఆగస్టు 15 వ తేదీతరువాత వచ్చిన కొత్తగవర్నరు సర్ జార్జి కన్నింఘామ్ నన్ను రాజీనామా చేయవలెనని కోరగా నేను మళ్లీ నిరాకరించాను. దానిమీద పాకిస్థాన్ గవర్నర్ జనరల్ క్రమవిరుద్ధంగా మమ్మల్ని బర్తరఫ్ చేశాడు. ఇందులో విద్వేషతా ప్రమాణాన్ని తీసుకొనకపోవటమంటూ ఏమీ జరగలేదు."

అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీఅభ్యర్థిగా ట్రూమన్ డ్యూయి ఎన్నిక

వాండెన్బర్గ్, స్టాసన్, మెక్‌ఆర్థర్ల ఉపసంహారం

ఫిలడెల్ఫియా, జూన్ 25: న్యూయార్క్ గవర్నర్ థామస్ డ్యూయిని అమెరికా అధ్యక్షుపదవికి లేదు అభ్యర్థిగా రిపబ్లికన్‌పార్టీ ఈ వేళ ఎన్నుకున్నది. ఇతనికి ప్రత్యర్థులుగా నిలబడిన టాఫ్ట్, వాండెన్‌బర్గ్, స్టాసెన్, కాలిఫోర్నియా గవర్నర్ వారెన్‌లు, రెండు పార్టీల ఓటింగు జరిగినమీదట ఇక తమకు గెలిచే ఆశ లేదని విరమించుకున్నారు. 3 వ సారి వోటింగులో డ్యూయి అనుకూలంగా 1094 వోట్లు వచ్చినవి. ప్రతికూలంగా ఎవ్వరూ వోటు చేయలేదు.

మొదటి తొలి ఎన్నికలలో డ్యూయికి 434, టాఫ్టుకు 224, స్టాసెన్‌కు 157, వాండెన్‌బర్గ్‌కు 62, వారెన్‌కు 59, మెకార్థర్‌కు 11 వోట్లు వచ్చినవి. డ్యూయి గెలుపవలెనంటే 548 వోట్లు కావలసి ఉన్నది. (మొత్తం ప్రతినిధులసంఖ్యలో సగం) రెండవసారి వోటింగులో అతనికి 515 వోట్లు వచ్చినవి. అప్పుడు అతని ప్రత్యర్థులు సంప్రదించుకున్నారు. టాఫ్ట్ స్టాసెన్‌లు ముందు నిష్క్రమించుకున్నారు. ఫలితానికై దగ్గర హోటల్లో వేచివున్న డ్యూయి సమావేశస్థలానికి వచ్చి ప్రతినిధులకు కృతజ్ఞతను తెలియజేశాడు. 1094 మంది రిపబ్లికన్‌పార్టీ ప్రతినిధులు, 15 వేల మంది ప్రజలు అతనికి జయధ్వానాలు చేశారు. రేడియో, టెలివిజన్ ద్వారా 7 కోట్లమంది (అమెరికాలోనే) అతని ప్రసంగాన్ని విన్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ యొక్క డెమాక్రాటిక్ పార్టీ ఆశే బలంగా లేనందువలన ఈ తరవ డ్యూయి తప్పకుండా అధ్యక్షుడు కావాలని అనుకుంటున్నారు.

కాశ్మీర్‌లో భారతసేనల విజయాలు

న్యూఢిల్లీ, జూన్ 24: ఈ మధ్య జమ్మూరంగంలో భారతసైన్యాలు శత్రువుల ముఖ్యస్థావరాలయిన నౌషారా, పోథా, మేండర్‌లను కమించుకున్నారు. ఈ సైనికచర్యలను భారతసైన్యాలు రెండు దళాలుగా జరిపినట్టు ప్రాంతమునుంచి ఒక దళము రాజౌరీనుండి ఒకదళం రెండూ బయలుదేరి, పోథాలో కలుసుకున్నవి.

పూంచ్‌నుండి బయలుదేరిన దళాన్ని శత్రువులు చాలా శ్రద్ధగా ఎదుర్కొన్నారు. శత్రువులతో భీకరబాహా పోరాడుచూ శత్రువుల స్థావరాలను వశపరుచుకుని గడ్డుప్రాంతాలనుండా వచ్చి, ఒక నదిని దాటి పోథాలో జూన్ 16 వ తేదీ ఉదయం 7 గంటలకు చేరుకున్నారు. ఇందులో మన సైన్యాలకు చాల ఆయుధాలు సామగ్రి పట్టుబడినవి.

రాజౌరీద్వారనుండి బయలుదేరిన దళాన్ని శత్రువులు నౌషారా, డోరా, నిరోజాల్, పంబాల్, కల్దాన్ మొదలైన ప్రాంతాల్లో మరికొంతలతో ఎదుర్కొన్నారు. కాని మన సైన్యాలకు తట్టుకోలేక వారు పోయినారు. దుండగీళ్లు 50 మంది చనిపోయినారు. 50 మంది గాయపడ్డారు. ఈ నెల 17 వ తేదీన పోథా చేరుకున్నది. కాని దుండగీళ్లు పారిపోతూ పట్టుకొన్నంతా తగలెట్టి పోయినారు. మన సైన్యాలు తాత్కాలికంగా విమానాలు సరఫరాకై ఏర్పాట్లు చేశారు.

జులైనడిల్లీలో వివిధరాష్ట్రప్రధానుల సంస్థాన ప్రతినిధుల సభ

న్యూఢిల్లీ, జూన్ 24: వివిధ రాష్ట్రాల ప్రధానులయొక్కయు, భారతీయదానియనులో చేరిన సంస్థాన ప్రతినిధుల యొక్కయు సభ జూలై 5 తేదీన యిచ్చట జరుగునని తెలియుచున్నది. ఇండియాగూప్రభుత్వ హోమ్, పునరాదరణ శాఖవారు ఈ సభను పోర్చాటుచేసిరి. దేశమునందలి వివిధ ప్రాంతములలో కొనసాగుతున్న శరణార్థులు సిరినివాసములకు శీఘ్రముగా పంపబడుటకు మార్గములను వారు చర్చించెదరు. శరణార్థుల పునర్నిర్మాణకై ఒక కార్యక్రమమును అందరు సమన్వయ భావమున నిర్వర్తింపవలసదానిని పరిశీలించుటకు తీర్మానం చేస్తారు. (ఆ. ప్రె)

హైదరాబాదుకు రహస్యంగా విమానం లో పాకిస్థాన్ నుండి ఆయుధాలసప్లై

అటకాయించడానికి ఇండియన్ ఫైటర్ విమానాలవిఫలయత్నం 'టైమ్స్' విలేఖరికథనం

లండను, జూన్ 25: పాకిస్థాన్ నుండి హైదరాబాదుకు ఆకాశమార్గమున ఆయుధముల రవాణా జరుగుచున్నదను ఆరోపణ విషయమై 'టైమ్సు' ఢిల్లీ విలేఖరి గన పత్రికకు ఈ క్రింది వార్త పంపెను:

"సింగం ఎడారియందలి ఏదోఒక ప్రదేశమునుండి ఒక విమానము బయలుదేరి రాత్రిసమయమున భారతదేశ భూభాగము మీద యెగిరి ప్రకాశమయమున హైదరాబాదు చేరుచున్నదని యిచట అధికారులు ఉద్ఘాటించుచున్నారు. హైదరాబాదు నగరమునకు 50 మైళ్ళు పశ్చిమమునవున్న బీదర్ వద్ద ఈ విమానము దిగుచున్నదని హైదరాబాదువందల గూఢచారుల మూలమున తెలియుచున్నది. బీదర్‌లో యుద్ధసమయమున నిర్మింపబడిన పెద్ద విమానాశ్రయము కలదు. ఈ విమానము నాలుగు ఇంజనులు కలదని, పోరిఫాక్సను పోలియున్నదని, కాని, దానిపైనున్న గుర్తులను కప్పివేసినట్లేదని ఆ విమానము చూచినవారు చెప్పుచున్నారు. ఆ విమానమును ఆపగించి, పకడ్బందీ గార్డుతో ఇండియన్ విమానదళ ఫైటర్లు యీ సప్లయ్ నిలింపచేసెనుగాని ఈ ప్రయత్నము లీకవ్వలేదని తెలియుచున్నది. ఈ విమానముయొక్క కార్యకలాపముల స్వరూపస్వభావములనుగూర్చి ఒక జవాబుచేయదగిన దేమియు లేనప్పటికి, హైదరాబాదు సంస్థానసైనికుల కది ఆయుధములను మందుగుండు సామగ్రిని సరఫరాచేయుచున్నదని యిచ్చట అధికారులు దృఢముగా నమ్ముచున్నారు. ఈ సప్లయిలు పాకిస్థానందలి నైజాము కావచ్చును లేదా మధ్యప్రాచ్యమునందలి ఒకానొక అరబ్బీదేశమునుండి వచ్చినవైనను కావచ్చును అని సూచించబడుచున్నవి. (సు. ప్రె.)

అట్లీతో మౌంట్‌బాటన్ సమావేశం

ఇండియా గవర్నర్ జనరల్‌గా పని చేసి విరమించిన లార్డ్ మౌంట్‌బాటెన్, బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల మంత్రి గోపాల్ చెకర్‌తో కలిసి బ్రిటిష్ ప్రధాని అట్లీని నిన్న ఆయన ఇంట్లో (10 డౌనింగ్ స్ట్రీట్) కలుసుకున్నాడు.

భారతప్రభుత్వం తో తిరిగి నైజాంప్రతినిధుల సంప్రదింపులు?

నవాబు, లాయక్‌అలీలతో ఏజెంట్ జనరల్ జెయిన్ యార్‌జంగ్ సమాలోచనలు

హైదరాబాదు, జూన్ 24: సమాలోచనలకై యిప్పుడు వచ్చియుండిన నవాబ్ జెయిన్ యార్‌జంగ్ బహదూర్, (మధ్యప్రదేశంనుంచి హైదరాబాదు ఏజంటు జనరలు) నెహ్రూ కోసీలాల రాజధానులలో అధికారులను ఎవరెవరినో సంప్రదించి మాట్లాడెను. సంభాషణలు ఒక గంటపైగా జరిగెను. సంభాషణ సమయమున ప్రధాని మిస్టర్ లాయక్ అలీ కూడ నుండిరి. గత రెండు రోజులలో నిజాం ఏజంటు జనరలు ప్రధాన మంత్రిని చాలాసార్లు కలుసుకొని మాట్లాడెను. నూతన భారత సమస్యలు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారితోను, భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారితోను తాను గావించినట్లుగా నవాబు, ప్రధానికి ఎరుకపరిచెనని తెలియుచున్నది. నవాబు జెయిన్ యార్‌జంగ్ హైదరాబాదు వచ్చుటకు అర్థిక వర్గములవారు ప్రాముఖ్య మొసంగుచున్నారు. ఇండియా హైదరాబాదు ప్రతినిధులమధ్య రాబోవు సమావేశమును, 10 రోజులలో తిరిగి రాయబారములు ప్రారంభమగునని వారు చెప్పుచున్నారు. నవాబ్ జెయిన్ యార్‌జంగ్ రేపు ఢిల్లీకి తిరిగివస్తాడు.

ఇండియా-హైదరాబాదు రాయబారములు తిరిగి ప్రారంభము కానున్నవని సిందుర్లోలనుండి యిచ్చట వ్యాపించియున్న వదంతి నిజమా కాదా అను విషయమును తెలుపు అధికార వర్గములవారు నిరాకరించిరి. నిజాం రాజాలీ మధ్యవర్తివారలు నడిచినవని తేలిచ్చుట తెలిసెను.

పోలాపూరు, జూన్ 24: హైదరాబాదు, బొంబాయిరాష్ట్ర సరిహద్దు గ్రామములలో పంచారము చేయుటకు స్వాంటుఆఫ్ ఇండియా సాయుధ అశ్వికుడు పండిత్ హృదయనాథ్ కుంజ్రూ నిన్న నిక్కడకు వచ్చివారు.

3 పర్సెంటు డిబెంచర్లు
మద్రాసు గవర్నమెంటువారిచే గ్యారంటీ యివ్వబడినవి.
మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజి బ్యాంక్ లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 609 హైదరాబాదు మద్రాసు-4.
చెల్లించిన మూలధనము, రిజర్వులు: రు 33 లక్షలపైగా
ప్రెసిడెంట్
సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్.
3½ 1958-68 డిబెంచర్లు, యిన్యూ రు 40 అంగళరకు పరిమితమైనవి. ఇవి పెట్టుబడికి యిప్పుడు లభించు. 1948 సం॥ జూలై 7 వ తేదీ (రుసుళకరి) వరకు దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తుతో పూర్తి సొమ్ము చెల్లించవలెను. ఈ దరఖాస్తుసంబంధిగాని ఏజెంటుసంబంధిగాను ఇతర వివరములు, దరఖాస్తుఫారములు పొందవచ్చును.
డిబెంచర్లు ట్రస్టు సెక్యూరిటీలు. 1938 బీమాచట్టము ప్రకారము యివి ఆక్షూపరు సెక్యూరిటీలు మరి అయివున్నవి. మెచ్యూరిటి సమయమున డిబెంచర్లు చెల్లించివేయబడు టిపంసెర్ పంపు యేర్పాటుచేయబడును.
ఎం. కృష్ణారావుయు, బి. ఎ. ఎల్. ఎం. ఐ. ఎ. ఎస్., సెక్రటరీ.

ఆంధ్ర ఇన్సురెన్సు కంపెనీ
లిమిటెడ్.
మచిలీపట్టణం.
పట్టాదార్లకు బోనసు
1000 కి సంవత్సరమునకు రూ. 8/-
వాటాదార్లకు డివిడెండు
100 కి రూ. 9/-
ఆస్తుల మొత్తం 1 కోటి 10 లక్షలు
అగ్ని - మోటారు - మెరీను మొదలగు
అన్నివిధములగు బీమాలు కలవు.
సంప్రదించవలెనని ప్రార్థన.
మీ దాసుడు
ఆంధ్ర యిన్సురెన్సు బిల్డింగ్సు,
తపాలా పెట్టె నెం. 6.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
1948 సం॥ జూన్ 26 శనివారం
శ॥ పంచమి రా 8 15 ఫా ప 4 25 వర్జ్యం రా 12 31 ల 2-19 ప.

బ॥ షష్ఠి జూన్ 27 ఆదివారం
ఆ॥ షష్ఠి రా 24 0 శత సా 7-28 వర్జ్యం రా 2 28 ల 4-21 ప.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
శనివారం

ఆంధ్రుల విద్యావసరములు

ప్రాంతీయ భాషద్వారా విద్యాబోధన జరుగవలెనని దాదాపు రెండు సంవత్సరముల క్రితము రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించిన నాటినుండి చెన్నపురి నగరమునందలి పాఠశాలలలో తమిళేతర భాషలద్వారా విద్యాబోధనమును విరమించుట జరిగినది. క్రమముగ తెనుగున విద్యాబోధ చేయు పాఠశాలలసంఖ్య తగ్గుటయు, తరగతులు పరిమితము చేయబడుటయు, అందువలన మాతృభాష ద్వారా విద్యాబోధనను పొందుచున్న తమిళేతర విద్యార్థులు హఠాత్తుగ తమిళముద్వారా పై తరగతినుండి విద్యనభ్యసింపవలసిన అసహాయ స్థితి ఏర్పడుటయు జరిగినది. తమ భాషనే నేర్చుకొని, తద్వారా విద్యనభ్యసింపవలసియుండెను; లేకున్న పోయెను గిన విద్యను శోధించు ప్రాంతములకు వెళ్ళవలసి యుండెను. ఉద్యోగ, వృత్తి, వ్యాపార తదితర కారణములుగ కొన్ని దశాబ్దములుగ నగరముననుండి, స్థిరవాసముల నేర్పరచుకొని ఉన్న ఆంధ్రులు తమ పిల్లల విద్యాభ్యాసముకొరకు వేరు ప్రాంతములకు పోవలసిన వారగుచుండిరి. అట్లు చేయజాలనివారు, తమ పిల్లలకు తమిళమును నేర్పుటకు సమాధాన పడుకొను చుండిరి.

ఈ దుస్థితి, ఈ అన్యాయమును గురించి విద్యామంత్రికి నివేదింపగ, నగరమునందలి పాఠశాలలలో తెలుగు తరగతులు స్వయంపోషకముగ లేవను కారణమున పాఠశాలల నిర్వాహకులు రద్దుచేయుచుండిరని, ఆంధ్రులు తమపిల్లలకు ప్రత్యేకము పాఠశాలలను స్థాపించుకొనిన ప్రభుత్వము, ఇతర పాఠశాలల కిచ్చినట్లు గ్రాంట్లు ఇవ్వగలదని తెలిపినదాని అంతవరకు స్వయంపోషకముగనున్న తరగతులు ఒక్కమారుగ, విద్యాబోధన ప్రాంతీయభాష ద్వారా జరుగవలెనని ప్రభుత్వము ఉత్తరువు చేసిన మరుక్షణమున "సప్తదాయకవ్యాపార" మెట్లస్యోనో విచారింపలేమ. పట్టణమునందున్న నాల్గు నక్షరములు ఆంధ్రులు తమ పిల్లల విద్యాభ్యాసమునకు ప్రత్యేక పాఠశాలలను స్థాపించుకొనవలెనను విద్యామంత్రి సూచన సహేతుకముగ లేకుండుటేగాక, ఆచరణ సాధ్యముగాదు. డా॥ కేసరివంటి విద్యాభిమానులు వ్యక్తిగతముగ ఎందరు పూనుకున్నను ఆంధ్రుల విద్యావసరములు పూర్తిగ తీరవు. డా॥ కేసరిగారు ముందుగా బాలురకు ఉన్నత పాఠశాలను, అనంతరము, ఈ సంవత్సరము బాలికోన్నత పాఠశాలను స్థాపించుటకు నగరమున తెనుగుబిడ్డలకు విద్యాసౌకర్యములు మృగ్యమగుటయే హేతువు. డాక్టర్ కేసరిగారి కృషి ప్రశంసనీయము. ఈ పాఠశాలల విజయమునకు ఆంధ్రులందరు శాయశక్తులతో పాటుపడవలసియున్నది.

ఈ పాఠశాలలవలన ఆంధ్రుల అవసరములు కొంత వరకు తీరవచ్చును. కాని విద్యామంత్రి ప్రాంతీయభాషా విధానమువలన కలిగినఇబ్బందులు, అసౌకర్యములు పూర్తిగ తొలగనేరవు. ఆంధ్రులు నగరమున ఏకక్ష ప్రాంతమునను కేంద్రీకృతమై లేరు. నగరము నాలుగు మూలలను వారు స్థిరవాసములు కలిగి ఇప్పటికి నాలుగైదు తరములుగ నుండుచుండిరి. ఇట్టి తెనుగు పాఠశాలలు నగర మంతటను ఏర్పడినగాని పట్టణ ఆంధ్రుల విద్యావసరములు తీరవు.

విద్యామంత్రి ఇన్ని పాఠశాలలకు 'గ్రాంట్లు' నిప్పింప యత్నించుటకు బదులు, పట్టణమునందలి వివిధ పాఠశాలలలో పూర్వమునలెనే విద్యాసౌకర్యములను కల్గించి, వాస్తవముగ తెనుగు తరగతులు స్వయంపోషకముగాకున్న ఆ లోటును భర్తీ చేయవచ్చును. ప్రభుత్వము ఈ విధముగ ధనసహాయము చేసిన ఏ పాఠశాలా నిర్వాహకులకు తెనుగు తరగతులను ఏర్పాటు చేయుటకు ఆభ్యంతరము ఉండదు అని మా విలేఖరితో ఒక తమిళ విద్యావేత్త తెలిపియుండెను. విద్య రాజకీయములకును, ప్రాంతీయాభిమానములకును అతీతమైనది. విద్యాభ్యాసమున పరిగణింపవలసిన విషయము ఒక్కటే. ఏ పద్ధతులలో, ఏ విధానమును అనుసరించి విద్యను బోధించిన పిల్లలు, సులభముగ, శీఘ్రముగ విషయములను గ్రహింప కలుగుదురు అన్నదే విద్యావేత్తలు గమనింపవలసిన విషయము కనుకనే విద్యావేత్తలుయావన్మంది మాతృభాషే విద్యాబోధనకు తగినసాధనమని తీర్మానించిరి.

ఈ సందర్భమున విద్యామంత్రి ఒక్క విషయము స్పష్టముచేయవలసియున్నది. చెన్నరాజధానియందున్న ప్రజల యావన్మందిని అక్షరాస్యులు చేయుట వీరి బాధ్యతగాదా? రాజధానియందలి ప్రజలందరికి సమాన విద్యాసౌకర్యములు కల్గించుట ప్రభుత్వ కనీస ధర్మముకాదా? నగరమునందలి తమిళేతరులకు విద్యాసౌకర్యముల విషయమై వీరికెట్టి బాధ్యతయు లేదా? విద్యాసంస్థలు స్వయంపోషకముగ నుండవలెనను వీరివిధానము సబబైనదా? ఈ ప్రశ్నలన్నింటికిని విద్యామంత్రి సమాధానము చెప్పవలసియున్నది.

ప్రాంతీయభాషా విధానమువలన నగరమునందలి ఆంధ్రులకు విద్యావిషయమున కల్గుచున్న ఇబ్బందులను విచారించి, వాటిని తొలగించుటకును, సౌకర్యముల నధికము చేయుటకును సూచనలు చేయవలసినదిగ రాష్ట్రప్రభుత్వము ఒక ఉపసంఘమును నియమించియుండెను. ఏప్రైల్ మాసములో ఈ సంఘ మేర్పాటైనను మేమాస మధ్యమునకుగాని ఈ విషయము సంఘసభ్యులకే తెలియలేదు. జులైమాసాంతమునకు వీరు తమ నివేదికను సమర్పింపవలసియున్నది. రివెన్యూమంత్రి పెరియార్ వారుగారు పెట్టిన పాఠశాలలు తిరిగి ప్రారంభమగు నాటికి ఈ కమిటి నివేదిక పూర్తియైన ప్రయోజనకరముగ నుండెడిది. కాని అట్లు జరుగకుండుటకు విద్యామంత్రి అశ్రద్ధ జాప్యమే కారణమని చెప్పవలసియున్నది. కమిటీ సభ్యుల నియామకముకూడ అంత ఎన్నతగినదిగాదు. అంతియే గాక ఈ ఉపసంఘమునందు ఒక తమిళప్రముఖుని కూడ నియమించిరి. ఇందువలననే విద్యామంత్రి "సదుద్దేశ్యము" స్పష్టమగుచున్నది! ఇప్పటికి ఈ సంఘ విచారణ ప్రారంభమైనట్లే కన్పింపదు. కనుక ఈ సంఘ విచారణ విషయములను విస్తృతముచేసి, నగరమునందే గాక, నగర పరిసరములందును పరిస్థితు లెట్లున్నవో విచారణ జరిపింపవలెను. ఈ సంఘమునందు విషయమెరిగిన మదురపురి నగరమునందలి ఆంధ్ర ప్రముఖులను కూడ సభ్యులుగ నియమించుటవసరము.

ఈ సంఘము విచారణ పూర్తియగు లోపున విద్యామంత్రి తమ పూర్వ ప్రకటనలను, ఉత్తరువులను ఉపసంహరించుకొనవలెను. అట్టి ఉపసంహారమువలన పరిస్థితులు వెంటనే వాటి కవి చక్కబడనేరవుగాన నగరమందలి ప్రభుత్వ పాఠశాలలన్నింటియందును పట్టణ ప్రాంతీయ భాషలన్నింటిలో విద్యాబోధనకు వసతులు కల్గింపవలెను. 1939 పూర్వము వరకు ఏయే భాషలలో విద్యాబోధన జరుగుచుండెనో, తిరిగి ఆ భాషలన్నింటియందును తరగతుల నెలకొల్పవలసినదని, అట్లు చేయని పాఠశాలలను ప్రభుత్వము గుర్తింపజాలదని స్పష్టము చేయవలెను. గ్రాంట్లను మంజూరుచేయరాదు. ఈ సందర్భమున నగరమందలి ఆంధ్రులు "పేరెంట్స్ అసోసియేషనులను" ఏ ప్రాంతమున కా ప్రాంతమున శాఖలతో సహ స్థాపించి గత పది సంవత్సరములలోను తమపిల్లల విద్యాభ్యాసమున కేర్పడిన ప్రతిబంధకముల వివరముగా నివేదికలు తయారుచేసి విచారణసంఘమువారికి సమర్పింపవలసియుండును. పట్టణమున, పరిసరములందున్న ఆంధ్రులు యావన్మంది సమైక్యకృషిసలిపి ఒక సమగ్ర నివేదికను సమర్పింపవలెను. ఈ నివేదిక సరిహద్దుల విచారణ సమయమున కూడ ఉపయోగపడగలదు.

రాజాజీకి సైజాం అభినందన

గవర్నర్ జనరల్ ప్రత్యుత్తరం

హైదరాబాదు, జూన్ 24 శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు భారతీయూనియన్ గవర్నరు జనరలు పదవిని స్వీకరించిన సందర్భమున మహోన్నతి కనబరించిన నిజాముకును, శ్రీ రాజగోపాలాచారిగారికిని మధ్య ఈ క్రింది తంతివార్తలు నడిచినవి. జూన్ 21 న నిజాం పంపిన తంతి ఇట్లున్నది:—

"మీరు భారతగవర్నరు జనరలుపదవిని స్వీకరించిన యవసరమున నా ఆనందవచనములను అందజేయుచున్నాను. శాంతి సంధాతలని కీర్తిగాంచిన మీ ఉద్యోగ కాలములో అల్లకల్లోలముగానున్న భారతదేశము శాంతిసౌఖ్యములతో వలరారునని విశ్వసించుచున్నాను."

సి. ఆర్. ప్రత్యుత్తరము

జూన్ 22 లేదీన గవర్నరు జనరలు నిజాముకు క్రింద్రిరీతిగా ప్రత్యుత్తర మొసంగెను:—

"మహామనర్హ కనికరించిన మీరు అందజేసిన శుభాకాంక్షలకు, సద్భావనలకు మెంతయు కృతజ్ఞుడను. మైనస్యము విరోధము నాకింతమాత్రము గిట్టదు. శాంతి సౌకర్యములకు గొంపోవు రాజమార్గము ఇదే అని మనకు చూపునని ఆశించుచున్నాను.

షోలాపూర్ వద్ద సంఘర్షణ

భారత పోలీసుల కాల్పులు

నల్గురు రజాకార్ల హతం

షోలాపూర్, జూన్ 24: షోలాపూరుకు 40 మైళ్ల దూరంలో హైదరాబాదు సంస్థాన సరిహద్దులలోనున్న కిసర్జానవాడి అనే గ్రామంపై గత ఆదివారంనాడు సుమారు 50 మంది రజాకార్లు దండెత్తినప్పుడు భారతయూనియన్ పోలీసులు వారి నెదుర్కొని తిరుగుకాల్పులు సాగించిరి. ఈ సంఘర్షణలో 4 గురు రజాకార్లు చనిపోయిరి. హతశేషులు పారిపోయిరి. ఈ సందర్భములో కొన్ని అరెస్టులుకూడ జరిగెను.

రాత్రిపూట నడిచే రైళ్ళ నిలుపుదల

షోలాపూరు, జూన్ 24: బర్సీ టౌనూరుల మధ్య రాత్రిపూట నైత్యే రాకపోకలన్నీ గతరాత్రినుండీ నిలిపివేయ బడినవి. చాలరోజుల నుండీ ఈ రైల్వే మార్గముపై రజాకార్లు, సాయుధ అరబ్ గూండాలు దిగివిగా దాడి చేయుచున్నారు.

జబ్బల్పూరులో నైజాం గూఢచారి అరెస్టు

జబ్బల్పూరు, జూన్ 24: నైజాం ప్రభుత్వ గూఢచారి అని అనుమానింపబడ్డ దిలేర్ ఖాన్ అను వానిని గత రాత్రి జబల్పూరు పోలీసులు అరెస్టుచేసిరి. అతడు శేఠ్‌దాసు అను మారుపేరుతో ఒక పాకీవాని యింట నివసించుచు హరిజనులను హైదరాబాదుకు రమ్మని ప్రోత్సహించుచున్నాడట.

జేటూల్‌లోకూడ యిదే పరిస్థితులలో నలుగురు ముస్లిం అరెస్టు జరిగినది.

బీరార్ సరిహద్దు ప్రాంతాలలో శాంతిరక్షణచట్టం అమలు

నాగపూరు, జూన్ 24: హైదరాబాదు భూభాగము నానుకొనియున్న చాందా (సి. పి) అమరావతి, అకోలా, ఇయత్‌మల్, బల్దానా (బీరార్) జిల్లాలలో సి పి; బీరార్ ప్రజాశాంతిరక్షణచట్టము లోని సెక్షను 8 బి. క్లాజు తక్షణమే అమలులోనికి తేబడుచున్నందున, పై చట్ట రీత్యా డిటెయిన్ చేయబడిన ఏ వ్యక్తికైనా హేబియస్ కార్పస్ అనుమతికొఱకు దరఖాస్తుపెట్టుకొనే అవకాశము రద్దుచేయబడినదని అధికారరీత్యా తెలియుచున్నది. చాందాలో గూండా శాసనంకింద

అరెస్టులు

నాగపూరు, జూన్ 24: చందా, వరోరా, బల్లార్‌పూర్ అను మూడుపట్టణములలోను, ఆహిరి, తిరోంచ అనే గ్రామములలోగూడ అనుమానాస్పదులను, దుండగీండ్రను గూండా శాసనముక్రింద తక్షణమే అరెస్టుచేయుటకు రాష్ట్రప్రభుత్వము నేడు పోలీసుల కధికారము లిచ్చినది.

వర్ధాలో ఇద్దరు ముస్లిల అరెస్టు

నాగపూరు, జూన్ 24: అబ్దుల్ సత్తార్ సులేమాన్ భాయ్ అను ఇరువురు వర్ధాలో ప్రజాశాంతి రక్షణ చట్టము క్రింద అరెస్టుచేయబడిరి. అక్టోబర్ 8 తారీఖు మొదట నాగపూరులో తపాలా ఉద్యోగిగా పని చేయుచు, ఆగస్టు 15 న పాకిస్తాన్‌పోవుటకు నిశ్చయించుకొనెను. పిమ్మట రహస్యముగా హైదరాబాదుకు పోయెను. అతడు సులేమాన్ భాయ్‌ను రజాకార్లలో చేరవలసినదిగా ప్రోత్సహించినాడట. సత్తార్ వద్ద పాకిస్తాన్‌లోని అతనిస్నేహితులతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరములు కొన్ని బయటపడినవి.

బీరార్‌కు 700 కుటుంబాల వలస

రజాకార్ల దారుణకృత్యాల ఫలితం

నాగపూరు, జూన్ 24: నైజాం భూభాగములో నున్న దూస్లీలో రెండు రోజుల క్రింద గ్రామస్థులకూ, రజాకార్లకు జరిగిన మతకల్లోలములో విపరీతముగా హత్యలు జరిగినందున ప్రజలు భయభ్రాంతులై పారిపోవుచున్నారనీ, బీరార్‌లోని (భారత) బల్దానాజిల్లాకు ఇంతవరకూ 700 పైగా కుటుంబములు వచ్చి పడినవనీ తెలియుచున్నది.

హైదరాబాదు పెయ్యాల్టు బ్యాంకులకు రిజర్వుబ్యాంకు ఉత్తరువు

హైదరాబాదు, జూన్ 24: రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి తంతి పూర్వకముగా వచ్చిన ఉత్తరువుల ననుసరించి యిచ్చటి పెయ్యాల్టు బ్యాంకులన్నీగూడ ఇండియను యూనియను నందలి బ్యాంకులపై డిమాండు డ్రాఫ్టులు యివ్వనిరాకరించు, ముత్తరులను తంతిద్వారా కముగా సొమ్ము అశ్రద్ధతను గూడ బ్యాంకులు పెల్లడించినవి. అ. ప్రె.

నైజాం వైఖరివల్ల భారతముస్లింలకు ముప్పు

కాలికట్, జూన్ 24. రజాకార్లదుండగములకలన హైదరాబాదునకాక భారతముస్లిములకుగూడ తీరని ప్రమాదమువాటిల్లుచున్నదనీ, ఈ సందర్భములో భారత ప్రభుత్వమునకు భారతముస్లిములు సర్వవిధ సహాయము చేయగలరనీ ఇక్కడ జరిగిన ఒక ముస్లిం బహిరంగసభలో తీర్మానింపబడినది. భారత నైజాం ప్రభుత్వముల మధ్య జరిగిన సంభాషణలలో నైజాం ప్రదర్శించిన వైఖరిగూడ వారు ఏకగ్రీవముగా ఖండించిరి. రజాకార్ సంస్థనురూపుమాపింపవలెనని వారు నైజామును కోరిరి.

మసీదులో బాంబు ప్రేలుడు

చందాసి, జూన్ 24 ఇక్కడి ఒక మసీదులో నేడు బాంబొకటి ప్రేలినది. వెంటనే పరుగెత్తుకు వచ్చిన పోలీసులు మసీదులో 10 తుపాకులు, రెండు బాంబులు, 50 సేర్ల మందు, తూటాలను, ఇనుప కడ్డీలను ఇంకా ఇతర ఆయుధములను పట్టుకొన్నారు. ఈ మసీదు కొందరు పుత్రవారులకుఆయుధాగారముగాఉపయోగించుచున్నదట. ఈ సందర్భములో 6 గురు అరెస్టు చేయబడిరి. దర్యాప్తు ఇంకా జరుగుచున్నది.

హైదరాబాదులో ప్రేలుడు

హైదరాబాదు, జూన్ 24 హైదరాబాదు నగరమందలి ఏడెన్ హోటల ప్రాంతములో గతరాత్రి 8 గంటలవేళ ఒక పెద్ద డైనామైట్ ప్రేలుడు జరిగినదనీ ఒక దీపస్థంభమునకు తప్ప మరిదేనికి దెబ్బలు తగులలేదనీ తెలియుచున్నది. ఈ సందర్భములో అరెస్టులు కూడా ఏవీ జరుగలేదు.

నిజాం పోలీసులచే విద్యార్థి హత్య

హైదరాబాద్, జూన్ 24: చింతల రామరెడ్డి అను విద్యార్థి యీ నెల 25, 26 లలో మన్మాడులో జరుగనున్న విద్యార్థుల శిబిరమునకు పోవుచుండగా నిజాం పోలీసులు అతనిని నిన్న బోరంగాబాద్‌వద్ద అరెస్టుచేసి విపరీతముగా కొట్టి తిమితోగూడ తీసుకొనిపోయినారు. తర్వాత పోలీసులు ఆ విద్యార్థిని కాల్చి చంపినట్లు తెలియుచున్నది.

మైసూరులో డిటెన్యూల విడుదల

బెంగుళూరు, జూన్ 24: మైసూరు ప్రజాశాంతిరక్షణ చట్టంక్రింద డిటెయిన్ చేయబడిన 7 గురు డిటెన్యూలు మైసూరు హైకోర్టుకు చేసుకున్న హేబియస్ కార్పస్ దరఖాస్తులను అధికారు లంగీకరించి డిటెన్యూలను నేడు విడుదల చేసిరి. ఈ డిటెన్యూలలో కార్మిక వాయకుడు కె. ఎన్. వాసన్ (బోలారు బంగారుగని) కూడ వున్నాడు.

వీరిని డిటెయిన్ చేసిన బెంగుళూరు జిల్లా మేజస్ట్రేటు అకారణముగా, అనాలోచితముగా, తొందరపాటుగా ప్రవర్తించినాడని జడ్జి తన తీర్పులో పేర్కొనెను.

తపాలా శాఖోద్యోగుల విన్నపము

హైదరాబాదు, జూన్ 23 హైదరాబాదు సంస్థానములోని తంతితపాలా శాఖోద్యోగులు ఈ క్రిందికిగా ఇండియా ప్రభుత్వ ప్రధానమంత్రికిని వార్తా వ్యవహార శాఖామంత్రికిని ఒక విన్నపమును పంపుకొనిరి.

ఇచటి తంతితపాలా శాఖోద్యోగులకు ప్రాణనష్టము కలిగినది అంగవైకల్యము కలిగినను అందుకు ఇండియా గవర్నమెంటు నష్టపరిహారమును యివ్వగలదను అభయహస్తము నీయవలెను. ఇచటినుండి ఉద్యోగులు చాలామంది భయముచేత నడలిపోయిరి. కొద్దిమంది ఉద్యోగులుమాత్రమే ఉండి ఇచటి కార్యభారము నంతను నిర్వహించుచున్నారు. ఇచటివస్తువులగిరాకీవల్ల సంసారపు ఖర్చు చాలా హెచ్చుగా నున్నది. కనుక హెచ్చు అలవెన్సు నీయవలెను. ఈ సంస్థానములోని తంతి తపాలా శాఖయెడల ఇండియా గవర్నమెంటువారి సంకల్పదోరణిని ప్రకటించవలెను. నైజాముకు ఇండియా గవర్నమెంటుకు ఒడంబడిక ఏమియును కుదురలేదు అందువల్ల ఇచటి ఉద్యోగులు చాలా ఆందోళనావస్థలో నున్నారు. చాలామంది ఇచట ఖర్చును భరించలేక అప్పులపాలైనారు. తమ కుటుంబములను పంచత్వరమునకు రెండుసార్లు మూడుసార్లుకూడా స్వగ్రామములకు పంపించవలసినవారైరి. బళరిద్దరు ఉద్యోగులు నైజాము పోలీసులు వశముందున్నారు. వారు ప్రభుత్వ వ్యవహార రహస్యములను సంగ్రహించి పెల్లడిచేసినారనే నేరారోపణ వారిమీద చేయబడెను. కాని, వారి విషయములో తంతి తపాలా శాఖావారేమియు జోక్యము కల్పించుకొనిన్నట్లు హారవర్య జరుపలేదు. అనేక మహజరుపెట్టుకొన్నను జోక్యము కలుగచేసికొనలేదు. ఈ సంస్థానంలోని తంతి తపాలాశాఖ ఉద్యోగుల విషయములో ఇండియా ప్రభుత్వము అవసరాధికారమును చూపి వారి కోరికలను దీర్చవలెను. లేనియెడల గత్యంతరమార్గములనుగూర్చియైనను ఆలోచించవలసియుండును.

నెహ్రూ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

దు కొత్తగా రాయబారములు ప్రారంభించడం అవుతుంది.

అసలు ఈవిషయంమీద మళ్ళీ చర్చలు సాగించుటకు ఏవిధమైన అవకాశమూ అవసరముగాని లేదు. ఎందుచేతనంటే, భారత ప్రభుత్వం మొన్న నైజాంకుచేసిన ప్రతిపాదనలలో సంస్థానప్రజలకు వారి కనీస ప్రాతిపదిక హక్కులను ఇవ్వవలసిందని మాత్రమేకోరిందిగాని అంతకుమించి ఏమీ అడుగలేదు. లోగడ సూచించిన మరతులను ఇక ఏమాత్రమూ సవరించుటకు వీలు లేదు: భారత ప్రభుత్వం తన ప్రతిపాదనలకు అపండిత్యమైన భాషలో తిరుగులేకుండా నిర్వచించింది. హైదరాబాదు సమస్య గూర్చి మనం అనవసరమైన ఉద్రేకము వ్యక్తపరచకుండా, ముందువెనకలు చూచింగా శాంతంగా ఆలోచించాలి. తొందరపడు కొన్ని దేనో సావకాశంగా చేయాలి. ఇండియా హైదరాబాదుల మధ్య సాయుధ సంఘర్షణ సంభవించేయెడల దాని ఫలిత పర్యవసానములు ఏవిధముగా ఉంటవో, ముందుముందు ఏ సమస్యలను మనం ఎదుర్కొనవలసిన వచ్చునో జాగ్రత్తగా యోచించాలి. హైదరాబాదు సంస్థానంమీదికి మీరు ఇంకా సేనలను నడిపించకుండా ఏమి చేయుచున్నారని కొందరు మనలను ప్రశ్నించుచున్నారు. ముందుముందు సేనలను నడిపవలసిన పరిస్థితికూడా వస్తే రావచ్చును. కాని మనం ఆపనిచేయుటకు ముందు, దాని వల్ల వచ్చే చిక్కులను సమస్యలను సాకల్యముగా పరిశీలించవలెను. నాసేనలను నేను ఉపయోగించుకోడానికి వెరవడం లేదు. కాని ఇటువంటి చర్యతీసుకొనుటవలన, అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఏవిధమైన పరిణామములు సంభవించేదీకూడా ఆలోచించుకొని, మరి ఆపనికి దిగడం యుక్తము. హైదరాబాదు భారతదేశంలో ఒక భాగం. ఆ సంస్థానములోని హిందువులకు ముస్లింలకుకూడా ఇండియాలో సమాన పౌరహక్కులూ, రాజ్యములో భాగస్వామ్యమును ఇవ్వగోరుచున్నాము.

రజాకార్ల దురాగతాలు

రజాకార్ నాయకుని ప్రలాపముల గూర్చిప్రస్తావించుచూ నెహ్రూఇట్లనెను: ఇత్తెహాదుల్ ముస్లిమీన్ హైద్రాబాదు సమస్యలోకి మత విద్వేషమునుకూడా జొప్పించి, రాజకీయ సమస్యను మతంతో ముడిపెట్టింది. నిజమునకు, హైద్రాబాదు సమస్యకూ మతమునకూ ఏ మాత్రము సంబంధములేదు. దేశములో రమారమి సంవత్సరము కిందట, 600 కు పైగా వున్న సంస్థానములు, రాష్ట్రములలో కలిసిపోవుటద్వారా అయితేనేమి సంస్థానకూటములుగా ఏర్పడుటవల్ల నయితేనేమి, నేడు 30 కి తగ్గించబడినవి.

ఇండియా పటం అనతికాలము మారిపోవుచున్నది.

మన దేశపు పటం ఒకటి యిప్పుడు కొత్తగా తయారుచేయబడుచున్నది; యీ పటము ప్రజలకు త్వరలోనే అందజేయబడును.

రమారమి నూరు, నూటయాభై సంవత్సరములనుండి పనిచేయుచున్న ఈ స్వదేశ సంస్థాన వ్యవస్థ ఇప్పుడు గుర్తు పట్టలేకుండా మారిపోయినది; ఇదంతా ఇండియా ప్రభుత్వముయొక్క మహిమవల్లనే అని నేను అనను. సంస్థాన ప్రజల ఉద్యమంకూడా ఈ పరిణామమునకు చాలావరకు హేతువు అయింది. ఒక్క హైద్రాబాదులో తప్ప మిగతా అన్ని సంస్థానములలోనూ ప్రజాస్వామిక ప్రభుత్వములు ఏదో ఒక రూపంలో యేర్పడి పనిచేయుచున్నవి. హైద్రాబాదు సమస్యను రెండు దృక్పథములనుండి పరీక్షించవలెను; ఒకటి సంస్థాన పరిపాలనను ప్రజాస్వామ్యసూత్రబద్ధముగా పునర్నిర్మించుట; రెండు, ఇండియా యూనియన్‌లో సంస్థానమును చేర్చించుట. సంస్థానం మీదికి కత్తిగానీ ఇండియన్ యూనియన్‌లో దానిని బలాత్కారంగా చేర్చించవలెనని మేము యత్నించుటలేదు.

కాశ్మీరూ హైద్రాబాదులేగాకుండా యింకా అనేక సమస్యలు ఒక దానితో ఒకటి పెనగొని ఉన్నవి; అందుచేత యీ సమస్యలో దేనినీ, మిగతవాటినుండి విడదీసి ప్రత్యేకంగా పరిష్కారమార్గం ఆలోచించుటకు వీలులేదు. హైద్రాబాదులోను, కాశ్మీర్‌లోను మేము ఇంతవరకు తీసుకున్న ప్రతివర్యవహారమును, ఉచితముగాను ఉన్నదని నేను ఘంటాపథంగా చెప్పగలను. ఏటి విషయంలో మేము దుర్బల విధానమును అనుసరించుచున్నామని విమర్శించేవారు ఎవరూ, స్థితులను సరిగా అవగాహన చేసుకోలేదన్నది విస్పష్టం." కాశ్మీర్‌లో జరుగుచున్న పోరాటంసంగతి! స్తుకొనిగుండెనీళ్లకు పాకిస్తాన్ ప్రభుత్వంయొక్క అండయేగాకుండా పాకిస్తాన్ సైన్యంయొక్క సహాయంకూడా ఉన్నదనీ, అయినప్పటికీ భారతీయసైన్యములు కాశ్మీర్‌కు వెళ్ళిన తరువాత ఈ కి నెలలలోను సంస్థానంలో అధికభాగమును అప్పుడే శత్రువినుక్తం చేసినదనీ నెహ్రూలు చెప్పెను.

"కాశ్మీర్‌సమస్యగూడా సతిసమస్యగాదు. కాశ్మీర్ ప్రజలు యావన్మందీ సంస్థానస్వాతంత్ర్యంకొరకు పోరాడుచున్నారు. ప్రజలలో దుండగీళ్ళకు సాయపడుచున్నవారు నూటికి ఒకరిద్దరు ఉండవచ్చును; కాని హిందువులలోను ముస్లింలలోను గూడా అత్యధికసంఖ్యాకులు షేక్ మహమ్మద్ అబ్దుల్లాపక్షాన బాహాటంగా నిలిచి ఆయనకు వత్తాసు ఇచ్చుచున్నారన్న విషయంలో అణుమాత్రమైనా సందేహంలేదు. కాశ్మీర్ సంస్థానమును అచిరకాలంలోనే శత్రువిముక్తంచేసి దేశమును స్వతంత్ర మొనర్చగలమని ఆశించుచున్నాము."

హైద్రాబాదువిషయంలో కేంద్రప్రభుత్వంమీదనూ, జమీందారీ సంస్కరణల విషయంలో యు.పి. ప్రభుత్వంమీదనూ సోషలిస్టులు టీకా సాగించుచున్న విమర్శకు జవాబుగా నెహ్రూలు ఇట్లు చెప్పెను:

"కేంద్రప్రభుత్వంగాని, యు.పి. ప్రభుత్వంగాని ఇంతవరకూ సాధించిన కార్యములు ఏమంత చెప్పుకోదగ్గవికావని నేను ఒప్పుకుంటాను. జమీందారీ రద్దు మొదలయిన విషయములలో యు. పి. లో కాలహరణం అవుతున్నదీ అంటే, దీనికి కొన్ని కారణములున్నవి; పరిపాలనాస్థానాలు చాలా పాతబడిపోవుట ఒకటి, అవసరాలకు తగ్గ ఉన్న ఇబ్బందులు రెండు తొలుతగ కాలములో ఉన్నట్లయితే, జమీందారీ విధానమును తెల్లవారేసరికి రద్దుచేసి ఉండేవారమని ఒక సోషలిస్టు నాయకుడు ప్రగల్భములు పలికెను. ఇటువంటి అసందర్భ ప్రలాపములతో ప్రయోజనములేదు. సోషలిజమను సెలకొల్పవలెనంటే అది చిట్టములమూలముగా సాధ్యముకాదు. ఊరికే శాసిస్తే జరిగేపనికాదు ఇది. ఈ లక్ష్యమును సాధించుటకు సోషలిస్టులతో సంప్రతింపులు జరిపి నిర్మాణాత్మకమైన కార్యక్రమమును ఒకదానిని మనం ఆచరణలో పెట్టవలెను; భారతప్రభుత్వం ఇంతవరకు అనేక విషయములలో సోషలిస్టులతో సంప్రతించి వారి సలహాలు తీసుకొన్నది. నిర్మాణాత్మకమైన కార్యక్రమమును అమలుపరచి సోషలిజమ్‌ను సెలకొల్పుటకుకంటే వ్యధి అవసరం; ఇది నిమిషములమీద జరిగేపనికాదు."

బర్లిన్ పాలక సంఘం రద్దు

(1-వ పేజీ తరువాయి)

వార్సాలో సమావేశమైన, కి తూర్పు ఐరోపా రాజ్యముల విదేశాంగమంత్రులు జర్మనీ భవిష్యత్తును నిర్ణయించుటలో అగ్రరాజ్యములు పోట్సడాం నిర్ణయములను అమలుజరుపవలెనని, ఇందుకు సంబంధించిన యీ దిగువ పనులను చేయవలెనని సిఫారసు చేసిరి.

జర్మనీ సైనికోద్యోగులకు జర్మనీ సైనిక శక్తి విచ్ఛిత్తికి, కృషిచేయుచూ, బ్రిటను, అమెరికా ప్రాంతాలప్యాలు పోట్సడాం నిర్ణయములను అమలు జరుపవలెను.

జర్మనీ పారిశ్రామిక కేంద్రమైన రూర్ను అగ్రరాజ్య చిత్తమును అడ్డు పత్యేంక్రింద్రకు తేవలెను.

ప్రజాసంస్థలకు, ప్రజాస్వామ్య పక్షములకు చెందిన ప్రతినిధులతో, యావత్తు జర్మనీకి ఒక శాశ్వతమైన కేంద్రప్రభుత్వమును నెలకొల్పవలెను.

పోట్సడాంలో నిర్ణయించుకొన్న ప్రకారం, జర్మనీనుండి ఆక్రమణ సైన్యములు ఒక సంవత్సరంలోగా ఉపసంహరింపబడుటకు వీలుగా, జర్మనీ సంధి ఒడంబడికను రచించవలెను.

దురాక్రమణకు గురియై నష్టపడిన దేశములకు, నష్టపరిహారములు చెల్లించుటలో జర్మనీ తన బాధ్యతలను నెరవేర్చుటకు తగిన యేర్పాట్లు చేయవలెను."

స్లావ్ విదేశాంగమంత్రుల సమావేశానంతరం యీ పైశిపార్సులు పొందుపరుడబడిన ప్రకటన నిలుపబడెను.

కోమిన్‌ఫార్మ్ సమావేశం?

వార్సాలో తూర్పు ఐరోపా రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం పూర్తియైన వెంటనే, కామిన్‌ఫారమ్ (కమ్యూనిస్టు సమాచార సేకరణసంస్థ) సర్వసభ్య సమావేశం జరుగవచ్చునని, ప్యారిస్‌లో కమ్యూనిస్టు అధికారవర్గములవారు అనిరి. అయితే కామిన్‌ఫారమ్ సమావేశం వార్సాలో జరిగేదీ లేదీ వీరు చెప్పజాలకుండిరి.

వార్సాకు సోకోలోవస్కీ రాక

జర్మనీలో సోవియట్ మిలిటరీ గవర్నరుగా ఉన్న మార్షల్ సోకోలావస్కీ, తూర్పు జర్మనీ ప్రభుత్వ నిర్మాణమునకు సంబంధించిన ప్రకటనపై చేత్రాలుపెట్ట నేడు వార్సాకు విచ్చేసెను.

ప్రస్తుతం వార్సా సమావేశంలో పాల్గొనుచున్న రాజ్యములు రష్యా, అల్బేనియా, బల్గేరియా, చెకస్లోవేకియా యుగోస్లావియా, పోలండ్, రుమేనియా, హంగేరీలు.

సెకండరీ స్కూళ్లలో హిందూస్థానీ శిక్షణ

ఉపాధ్యాయుల దర్శీదుకు ప్రభుత్వ ధనసహాయం

మదరాసు, జూన్ 24: చెన్నరాష్ట్రంలో గల సెకండరీ పాఠశాలలన్నిటియందు హిందూస్థానీ నేర్పుటకు ఏర్పాటు ఉండవలెనని ప్రభుత్వం తెలిపియున్నది. అయితే అన్ని పాఠశాలల్లో హిందూస్థానీ నేర్పేరదుకు తగినంతమంది ఉపాధ్యాయులు లేకున్నారు. కావున అట్టి హిందూస్థానీ ఉపాధ్యాయుల తర్ఫీదుకు పూనుకొనే విద్యాసంస్థలకు ప్రతినిధులవారు నిఖరఖర్చులో సగభాగము గ్రాంటుగా నొసంగగలరని ప్రకటిస్తున్నారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి సహాయంతో యీ ఉపాధ్యాయుల తర్ఫీదు పని సాధ్యమైనంత త్వరలో నెరవేర్చగలరని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో గల అన్ని సెకండరీ పాఠశాలలలో హిందూస్థానీ బోధనకు ఏర్పాటు ఉండవలెనంటే 1200 నుండి 1500 వరకు ఉపాధ్యాయులు కావలసి యున్నది. ప్రస్తుతానికి దక్షిణ భారత హిందీ సభయందు తర్ఫీదు అయిన ఉపాధ్యాయులు 800 మంది మాత్రమే ఉన్నారు.

ప్రాంతీయ భాషల్లో ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

చెన్నపురి, జూన్ 23: చెన్నరాష్ట్రంలోని నాలుగు ప్రాంతీయ భాషల్లోనూ సంవత్సరానికి ఆరుశాఖలలో ఉత్తమ గ్రంథాలకు రు 500 చొ॥ బహుమతులు ఇచ్చుటకు మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిమిత్తం గ్రంథాలు 12 శాఖలుగా విభజింపబడినవి. వీనిలో మొదటి ఆరుశాఖలకు ఒక సంవత్సరం మిగతా ఆరు శాఖలకు రెండేండ్ల సంవత్సరాల బహుమతులు ఇవ్వవలెను.

ఆయాశాఖల్లో ఉత్తమ గ్రంథాలేవో నిర్ణయించుటకు- ప్రభుత్వం ఈ క్రింది సంస్థలను నియమించింది: తమిళ వర్గీకరణ గం, తెలుగుభాషా సమితి, కేరళ సాహిత్య పరిషత్, కర్ణాటక సేవాసంఘం.

గ్రంథాలు ఈ క్రింది శాఖలుగా విభజింపబడినవి.

(1) పద్యాలు, పాటలు, (2) కథ, దేశ సంచారం, స్వీయచరిత్రలకు సంబంధించిన గద్యాలు. (3) కథలు, (4) నవలలు, నాటకాలు, (5) సాహిత్య, చరిత్ర, పురాణాలలో పరిశోధన గ్రంథాలు, (6) భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం, (7) ప్రకృతి శాస్త్రం, వ్యవసాయం, (8) చరిత్ర, ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, సామాజిక విజ్ఞానం, (9) గణితం, ఖగోళశాస్త్రం, యంత్రశాస్త్రం (ఇంజనీరింగు), (10) శిశు సాహిత్యం (11) విద్యాబోధన పద్ధతులు, మానసికశాస్త్రం, వేదాంతం, (12) వైద్యశాస్త్రం, ఆరోగ్యవిధులు.

కార్పొరేషను పనివారి సంఘం

కార్పొరేషను కన్సర్వెన్సీ కార్మికుల వెళ్ళారు సంఘంయొక్క కొండితో పుశాఖ ప్రారంభోత్సవమును బుధవారంనాడు ఆర్థికమంత్రి బి. గోపాలరెడ్డిగారు జరిపి, అచల చేరియున్న హరిజను లందరిని తానుకు మూసే ఆర్డరులో ప్రాగంభించే మద్యనిషేధ విధానం నగరంలో జయప్రదమగుటకు తోడ్పడవలెనని, ప్రభుత్వంవారిచ్చే సహాయం పూర్తిగ వినియోగించుకొని తమ బాలురకు విద్య నేర్పించి ప్రభుత్వోద్యోగాలకు అర్హులుగ చేయాలనియు హెచ్చరించిరి.

సత్రపాల వెంకట్రామనుగారు అధ్యక్షత వహించిరి. కార్పొరేషను కమిషనరు, హెల్త్ఆఫీసరుగారు హాజరయ్యిరి. ఎం. ఎ. భూపతిగారు, కార్పొరేషను లేబరు వెలుఫేరు ఆఫీసరు ప్యాంతోపవ్యాసము నొసంగిరి. ఆంధ్ర హరిజన సంఘంవారు మంత్రిగారికి స్వాగత పత్రి మొసంగిరి.

బ్రాంచి కార్యదర్శి సంఘాధ్యక్షులుగ బి. ఎస్. మూర్తిగారును, కార్యదర్శిగ నిప్పట్ల శోభయ్యగారు, కోశాధికారిగ సుబ్బయ్యయ్య, ప్రెసిడెంటుగా సుబ్బయ్యగారు ఎన్నుకోబడిరి.

కార్పొరేషను

మదరాసు కార్పొరేషను సంఘం మేయరు డా॥ యు. కృష్ణరావుగారి అధ్యక్షతను మంగళవారం (22 తే) సమావేశమయినపుడు, మంత్రి జేనియలు తాను సుగారి మరణమునకై సంతాపము తెల్పుతు తీర్మానించబడెను.

సర్ అన్నామలై చెట్టిగారు మరణించినందుకు విచారం తెల్పుచు, వారు తమిళ భాషకు చేసినసేవను కొనియాడుచు వేరొక తీర్మానం గావించబడెను.

గౌ॥ మంత్రి హా. సీతారామరెడ్డిగారు 23 తే. బల్లారికిపోయి, ఆ జిల్లాలోను, కర్నూలు జిల్లాలోను సంచారంచేసి 29 తేదీన మదరాసు వస్తారు.

నగరమున ఆంధ్రబాలికల ఉన్నత విద్యాభ్యాసమునకు ప్రత్యేకపాఠశాల

డాక్టర్ కేసరి 'కన్యావిద్యాలయ' ప్రారంభోత్సవం: న్యా॥ శ్రీగోవిందరాజాచారి ప్రశంస

చెన్నపట్నం, జూన్ 25 నిన్న సాయంకాలము పైలూరులో 'హార్మిటేజ్' ఇంటిలో విజయనగరం మహారాణి శ్రీమతి విద్యావతి 'కేసరి కన్యా విద్యాలయము' నకు ప్రారంభోత్సవము జరిపిరి. డా॥ కేసరి ఉపవనమునకు కన్యావిద్యాస్థాపనకై లక్షరూ. నిచ్చిరి. తెలుగుపిల్లలకు తెలుగులో విద్యగరపు పనులు నగరములోని పాఠశాలలలో క్రమక్రమముగా లోపించుచుండుట చేత తెలుగువారు పడుచున్న అవస్థలను గమనించి, డా॥ కేసరి మగ పిల్లలకొరకై ఒక హైస్కూలును స్థాపించుటకు ఒక లక్ష ఏబది వేల రూపాయలను ఇంతకు ముందె ఇచ్చిరి. ఇప్పుడు కేసరి హైస్కూలు దినదిన ప్రవర్ధమానముగా అభివృద్ధిచెందుచున్నది ప్రస్తుతము వాల్గన పాఠశాలకు గల కన్యావిద్యాలయ స్థాపనతో కేసరిగారు విద్యాభివృద్ధికై ఇచ్చిన విరాళపు మొత్తము 2½ లక్షలగునని, విద్యాలయ ప్రారంభోత్సవమున కన్యశ్రుతి వహించిన న్యాయమూర్తి శ్రీ గోవిందరాజాచారిగారు తెల్పిరి.

విద్యాలయ ప్రారంభోత్సవమునకు శ్రీ యుతులు పామి వెంకటాచలం చెట్టి, బులుసు సాంబమూర్తి, వేపా రామేశం, ప్రతిపాటి సత్యనారాయణ, విస్సా అప్పారావు, పప్పు సోమసుందరం, గరిమెళ్ల సత్యనారాయణ, డి యస్. శర్మ, టి. యస్ శాస్త్రి, న్యాయపతి రాఘవరావు, మునగాల రాజా, గిడుగు సీతాపతి, వెంకటప్పగారలు విచ్చేసిరి.

శ్రీ యం. శేషాచలపతి విద్యాలయము నాశీర్వదించుచు పలువురు ప్రముఖులు పంపిన సందేశములను చదివిరి.

ప్రార్థనానంతరము శ్రీ గోవిందరాజాచారి అతిథులను సందర నాహ్వానించుచు, 'ఏ కారణములవల్ల నైతేనేమి, ప్రస్తుతం మద్రాసులోని అనేక పాఠశాలల్లో తెలుగును నిలిపేశారు. మన పిల్లలకు తెలుగులో చదువు చెప్పించుటో లేకపోవటం న్యూనత అని తోచింది. మొదట్లో చందాలువసూలుచేసి, ఒక ఎలిమెంటరీ స్కూలును స్థాపించాం కాని దానివల్ల ఎక్కువ ముందుకు పోలేముకదా. అప్పుడు డాక్టర్ కేసరి, 'నేనిస్తాను, పాఠశాలను నడిపించండి, అన్నారు. ముందు కన్యావిద్యాలయాన్నే స్థాపించాలని డా॥ కేసరి తలంపు. కాని బాలుర విద్యాలయాన్నే స్థాపించారు. అయినా ఆ విద్యాలయంలో బాలికలుకూడా చదువుకుంటూనే ఉన్నారు. స్కూలుకూడా దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి కావాగింది. రెండేటి ఏడు, ఆరవ ఫారాన్నికూడా ప్రారంభించాము. ఈ సంవత్సరం, స్కూల్లో చేరటానికి అసంఖ్యాకంగా వస్తున్నారు పిల్లలు. డా॥ కేసరిగారు హైస్కూలుకు, ఈ విద్యాలయానికి, మొత్తం రెండున్నరలక్షల రూపాయలు బ్యాంకులో ఉన్న ఫిక్సెడ్ డిపాజిట్ (మూలధనం) ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ కన్యా విద్యాలయాన్ని అద్దె ఇంటిలో ప్రారంభించాం. పేరేభవనాన్ని నిర్మిస్తున్నాము. ఇక్కడి బాల్గన ఫారం దాకా తెలుగులో చదువు చెప్తారు. వచ్చే ఏడు విదవఫారాన్ని ప్రారంభిస్తాము" అని గోవింద రాజాచారిగారనిరి.

శ్రీమతి విద్యావతిదేవి ప్రసంగించుచూ డా॥ కేసరి పాత్రతో నెరిగి దానము చేసినందుకు, సంతోషమును వెలిబుచ్చిరి. విద్యాదానమునకు మించిన దానము లేదు. అందులో స్త్రీలకు విద్యాదానము చేయుట గొప్ప విషయము, అని రాణీగారనుచూ, తాము ఈ విద్యాలయమునకు రాజపోషకులుగా నుండగలమని తెల్పిరి.

డా॥ కేసరి, ఆడుపిల్లలకు విద్యయే కాక వ్యాయామము, వృత్తివిద్య కూడ అవసరమనుచూ, ఇట్టివి నేర్పుటయే తమ సంకల్పమనిరి. స్త్రీలకు వృత్తులను నేర్పినచో వారు ప్రతి విషయములోనూ స్వయంశక్తిపై ఆధారపడి కుటుంబముల పురోగతితో నిర్వహించగలరు. అందులన అందరు నూ విద్యాలయ విజయమునకు తోడ్పడవలెనని విన్నవించిరి.

శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ కొన్ని ప్రశంసా పద్యముల చదివినతర్వాత విద్యాలయ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మంజులమ్మ వందనములతో కార్యక్రమము ముగిసెను.

భారత ఆధినివేశ శాసనసభ

ఆగస్టు 9 వ తేదీన సమావేశం?

న్యూఢిల్లీ, జూన్ 24: ప్రస్తుతం నిర్ణయించబడిన కార్యక్రమాన్ని పట్టి అధినివేశన శాసనసభ ఆగస్టు 9 నుండి సెప్టెంబర్ 4 వరకూ జరుగుతుందని తెలుస్తున్నది. కిందటి సమావేశంలో మిగిలిపోయిన అధికార, అనధికార ప్రతిపాదిత బిల్లులు ఇప్పుడు చర్చించబడతవి. అదికాక ఆగస్టులో కాబోయేమంత్రివర్గ అర్డినెన్సులన్నిటికి శాసనాలను చేయటంకూడా జరగుతుంది.

శాసనసభా సమావేశానికి ముందు రాజీపన్ను, వ్యాపార లాభాలపన్నులు హిందూ న్యాయశాస్త్రహరణ, ఫ్యాక్టరీ చట్టసవరణ, బిల్లులను పరిశీలించటానికి నియమించబడిన సెలక్టుకమిటీలు సమావేశమై, తమ నివేదికలను తయారుచేయగలవు. హిందూన్యాయశాస్త్ర హరణబిల్లు సెలక్టు కమిటీ జులై 20 వ తేదీన సమావేశమవుతుంది. ఫ్యాక్టరీ చట్టసవరణబిల్లు సెలక్టు కమిటీ జులై 26 వ తేదీన సమావేశమవుతుంది. రాజీపన్నుబిల్లు సెలక్టు కమిటీ, వ్యాపారలాభాల పన్ను సెలక్టుకమిటీ జులై 28 వ తేదీన సమావేశ మవుతవి ఎస్టేట్‌డ్యూటీబిల్లు సెలక్టుకమిటీ ఆగస్టు 2-వ తేదీన సమావేశ మవుతుంది.

(యు. పి. ఐ.)

నాగరిక దేశము లన్నింటిలో మాతృభాషద్వారానే విద్యాబోధ

బహుభాషా ప్రాంతములలో విద్యావిధానము: స్విట్జర్లాండ్ సాదృశ్యము

చెన్నపురి, జూన్ 25: చెన్నరాష్ట్ర ప్రభుత్వపు 'ప్రాంతీయభాషా విద్యావిధానము'పై తమ అభిప్రాయ మేమని, నేడు మా ప్రతినిధి ప్రభుత్వ విద్యాశాఖతో ప్రత్యేక సంబంధముకల ఒక ఉన్నతాధికారిని అడుగగా. "నేను ప్రభుత్వసేవకుడను. ఏమి చెప్పగలను. కాని విద్యాప్రచారమునకు అవసరమైన మానవత్వముమాత్రము కనుపడుటలేదు" అని ప్రారంభించిరి.

గాంధీజీ అంతేవాసి శిష్యులను అని చెప్పుకొనువారు చేయదగినపనికాదిది అని ఈ అధికారి అనెను. సంభాషణలో వీరు ఈ క్రింది అభిప్రాయములను వెల్లడించిరి: అసలు ప్రాంతీయ భాషలో విద్యాబోధను జరుపవలెనని ప్రకాశంగారి హయాములో జరిగిన నిర్ణయములో మాతృభాషకు పూర్తిగా దుర్గతి ప్రారంభించినది. 1920 లో చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు, సేలం మొదలైన జిల్లాలలో తెలుగు చదువుకొనువారికి ఎట్టి ప్రతిబంధకములును లేకుండెడివి. కాని రాజకీయ రంగము విస్తృతమైనకొలది, సంకుచిత తత్వములు పెరిగిపోసాగినవి. విద్యార్థులు రాజకీయములలో పాల్గొనుటవలన రాజకీయోద్యమము బలపడియుండి వచ్చునను; కాని విద్యలో రాజకీయములు ప్రవేశించుటతో నైతికపతనము ప్రారంభించినది. రాజకీయ స్వాతంత్ర్యము లభించు నాటికి విద్యారంగము నందును రాజకీయవిద్వేషములు అక్రమించినవి. అట్టి దురాక్రమణలో ఒక భాగమే ఈప్రాంతీయ భాషలో విద్యగరపట.'

విద్యాశాఖయనగా మానవ పునర్నిర్మాణశాఖ

శాసనసభాధ్యక్షునివలెనే మంత్రులుకూడ రాజకీయసన్యాసముచేయుట అవసరమని తోచుచున్నది. ముఖ్యముగా విద్యాశాఖ అత్యుత్కృష్టమైనది. విద్యాశాఖయనగా మానవపునర్నిర్మాణశాఖ. రాష్ట్రములోని పిల్లలందరికి విద్యామంత్రి తండ్రివంటివాడు. ఈపిల్లలందరను పక్షపాతరహితముగా సాకి, పెద్దవారిని చేయు భాధ్యత విద్యామంత్రిది కాని పక్షపాతములపై ఆధారపడియుండు రాజకీయములను ఆధారముచేసుకొని, ఆ పక్షపాత బలముతో విద్యాప్రచారశక్తిగా మార్చి, మన పిల్లలను పాయలుగా చేయబూనినచో మన భవిష్యత్తు ఎంత దారుణముగా నుండును! బాధ్యతలేని పరాయి ప్రభుత్వము పాటికూడా మన జాతీయ ప్రభుత్వము చేయుచేకున్నచో, మన స్వాతంత్ర్య సంపాదనలో కల పరమార్థము ఏమి!

నేటి ద్విభాషాప్రాంతములు, రేపటి నాడుకు పోవచ్చును. లేక తెలుగునాటికి పోవచ్చును. తమిళనాడుకు, తమిళము ప్రాంతీయ భాష. అట్టి తెలుగు నాటికి, తెలుగు ప్రాంతీయభాష. కాని ద్విభాషా ప్రాంతములకు యీ రెండును ప్రాంతీయభాషలే.

ఇతర దేశములందు విద్యా బోధనపద్ధతి

మన దేశీయులలో పలువురికి, మన దేశము వైజ్ఞానికముగా తదితర దేశములకంటె కొప్పదని అను అహంభావమున్నది. పరాయిదేశములలో ఏమిచేయుచుండిరో ఆలోచింతము. కనడాలో ఒక భాగములో ఫ్రెంచివా. పెక్కుడుగా నున్నారు. మరియొక భాగములో ఇంగ్లీషువారెక్కువ. అందులన కనడాలో ఇంగ్లీషు, ఫ్రెంచి, రెండు భాషలలో విద్యాబోధనచేయుట కేర్పాటులు చేయబడినవి. స్విట్జర్లండ్ అన్నింటికన్న చక్కటి ఉదాహరణ. స్విట్జర్లండ్‌లో ఫ్రెంచి, ఇటాలియన్, జర్మన్, స్విస్—యీ నాలుగు భాషలను పోషించుటకు ఏర్పాటులున్నవి. అంతేచిన్నదేశమైన స్విట్జర్లండ్‌లోనే, వారు అన్ని సౌకర్యములు చేసికొనగలిగినారు. వారికి విద్యాప్రచారము సుగమము. కాని మన రాష్ట్రములో ద్విభాషా ప్రాంతములలో చేయు చేయవలెనో తెలియక ప్రవర్తించుచున్నారు. విద్యామంత్రిగారి యీ విషయములు తెలియగనే అనుకొందును. తెలిసికూడా ఇట్లు చేయుచున్నారని సత్యాగ్రహులపై ఆరోపణలు చెయబాలను.

విద్యాశాఖ బాధ్యతలు

విద్యాప్రచారములవల ఆర్థికముగా లాభములు నష్టములు వచ్చుచున్నవనుట పొరపాటు. విద్యాబోధన ప్రజాజనం, ప్రతిభను విజ్ఞానవ్యాప్తి యే. దానివలన ఖజానా నింపకపోవచ్చు. కాని దేశమంతయు విజ్ఞానముతో నిండును. దేశము స్వర్గమగును. విద్యాశాఖకు కూడ బాధ్యతలు కలవు. ఒకటి ఆరోగ్యప్రచారము. మనలో అకుశాస్త్రములు చాలాతక్కువ. ఇంతవరకు అకుశాస్త్రతను ఎక్కువచేయుటకు ప్రయత్నములు జరగలేదు. కాని నిరక్షరాస్యులు రాజకీయోద్యమములలోనికి దింపుటచే రాజకీయములు ప్రమాదభరితము లగుచున్నవి. ఇక, విద్యాప్రచారము. మనకునల కొద్దిమంది అక్షరాస్యులలో. కొద్దిమంది మాత్రమే గ్రంథములు ప్రారంభించుటకు శక్తికలిగియున్నారు. వారిలో అనేకులు హైస్కూలుబడాటరు. ఉన్నలేపాఠశాలజాబితా కొద్దిమంది కళాశాల విద్యలోనే విద్యను ముగింతురు. విశ్వవిద్యాలయములో పరిశోధనలు జరిపి, సంపూర్ణముగా విద్యాంతులైనవారు, భారతదేశమంతటా కలిపి కొన్ని వేలకంటె ఎక్కువమంది ఉండరు. చివరకు విద్యాసంస్థల ముఖముచూడని విజ్ఞానులనేకులున్నారు. వారి వలన సంఘమునకు పైకికము గా అనేకమేళ్లు జరుగుచున్నవి. కాని విద్యాంతులైన విజ్ఞానులకు జేయుమనకు కలిగు లాభములు అనంతమైనవి. ఈపనులన్నియు విద్యామంత్రి చేయవలసినవి. విద్యామంత్రి ఎంతవరకు తన భాధ్యతను నిర్వర్తించుచున్నాడన్న విషయము నిరిత్రకారులు నిర్ణయింపగలుగుదురు. కాని ఈ లోగా మనమందరము నిస్పృహులుగా మనమందరము నిస్పృహులుగా

యుద్ధ విరమణ అతిక్రమణ

ఇజ్రాయిలుప్రభుత్వపు ప్రతిక్రియ

టెలావీవు, జూన్ 25: పాలస్తీనాలో యుద్ధమును ఆరబ్బులు, యూదులు కొలది కాలము వరకు విరమించవలెనని విక్కి రాజ్యసమితి ఆజ్ఞాపించెను. పాలస్తీనాలో కొత్తగా ఏర్పడిన యూదు రాజ్యమగు ఇజ్రాయిలు ప్రభుత్వము అందుకు అంగీకరించినది. కాని దుండగీండ్లను ఇర్గున్ జాటీలూమీ (యూదజన సమితి) దొంగలేనుగా టెలావీవులోనికి ఆయుధసామగ్రులను దిగుమతిచేయుటకు ప్రయత్నించినది. ఒక నౌకమీద ఆయుధములను తీసికొని చిచ్చు దింపుటకు యీ యూదీయ సంఘదొంగలు ప్రయత్నించిరి. కాని యిట్టి చర్య యుద్ధవిరమణ ఒడంబడికకు విరుద్ధమనది అందు లక్ష్యఇజ్రాయిలు ప్రభుత్వ సైనికులు టెలావీవు సమీపతీరమున పై జెట్టిన యూదుసమితి యోధులను అడ్డగించిరి. వారిలో 60 మందిని అరెస్టుచేసిరి.

ఇజ్రాయిలు ప్రభుత్వపు సేనలో యీ యూదుసమితి యోధుల దళములుకూడా ఒకప్పుడు చేరియుండినప్పటికి, యిప్పుడు ఇజ్రాయిలు ప్రభుత్వముతో తమ సంబంధమును విడగొట్టుకొన్నవి యీ యూదుసమితి సేనానాయకుడు మెనాహెం బీగిన్‌గారు నేడు ప్రకటించిరి. ఇజ్రాయిలు ప్రభుత్వపు వాగన్నాసేలతో కలిసియుండవని ప్రకటించెను.

మై బాధపడుచున్నాను. విద్యామంత్రి, మనమూకూడా చరిత్రలో విచిత్ర పాత్రధారుల మగుదుము.

చెన్నపట్నములోని కళాశాలలలో ఇంతవరకు ప్రాంతీయభాష ప్రవేశపెట్టలేదు. అది జరిగినచో, గంధర్వగోళము ఇంకనూ హెచ్చెడిది. 1926 నుంచి తెలుగుకు ఉద్వాసనచేయుట గట్టిగా ప్రారంభమయినది. ఇప్పటికి బాధాపు అన్ని హైస్కూళ్లను, ఒక్క ప్రాంతీయభాషకు కట్టుబడిపోయినట్లే నిజముగా, కొన్ని స్కూళ్లలో తెలుగు విద్యార్థులు తక్కువగా నుచ్చుచుండి యుండవచ్చును పైవేట్ మేనేజిమెంటుకు ప్రభుత్వ ప్రోత్సాహమనవలసము. సామాన్యముగా, విద్యాప్రచారము చేయలానిన వ్యక్తులకు సంపుచితత్వము లుండవు

చదువువారి సంఖ్య తగ్గుటకు కారణము

ఇవి అన్నియు అటుంచి ప్రాథమిక పాఠశాలల విషయమై శ్రద్ధబూనుట అవసరము. పిల్లలను దూరపు స్కూళ్లకు పంపలేముకదా. దగ్గరలోఉన్న స్కూలునందు, తెలుగులేకున్నను, పిల్లలను అందులోనే చేర్చి, అర మును చెప్పుదురు. దీనివలన కూడా తెలుగు చదువువారి సంఖ్య తగ్గుచున్నది. ప్రాథమిక విద్య సమంజసముగా క్రమముగా నుండినచో, హైస్కూలు విద్య దానంతట అదే చక్కబడును.

ఇంతేకాదు, మనచేమి చేయగలుగుదుము? మనమందరము శాంతికాముకులము. తెలుగు నేర్పుమనచో, కిక్కురుమనకుండా, అరవమును మన పిల్లలకు నేర్పింతుము. ప్రజాప్రభుత్వములక్రింద ప్రజాందోళన జరుగుటకు అవకాశములు కలవేకదా పెద్దలను అడిగి తెలుసుకొనవలెను. మనకు ఐదుగురు తెలుగు మంత్రులుకలరు. వారిపైన బాధ్యత వేసి మనము ఊరుకొన్నచో, మనకు పెద్ద అపాయమురాదనే నా విశ్వాసము.

ఎగ్మూరు పాఠశాల ఉదంతం

ఎగ్మూరు బాలికల ఉన్నత పాఠశాలలో నిరుడు ఏకా మిషపై తెలుగు ఉపాధ్యాయిని సరోజనమ్మగారిని బల్లారి ప్రాంతాలకు మార్చిరి. ఇప్పుడు ఈ ఏడాది ఒక తండ్రి ముద్దుగు బాలికలను తీసుకుపోగా తెలుగు నిరుడే తీసేశాము. ఒక్క మళయాళ బాలికలకే స్థానమున్నదిఅన్నారు. తెలుగు బాలికలు 6గురుండగా తీసేశారు కారణాన ముగు స్పష్టత చెప్పటం, అనంతరం ఆసలు తెలుగుపిల్లలకు స్థానమే లేదుకదా చెయ్యాలం కళ్లారా చూస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలోనే ఇల్లా జరుగుచూడగా ప్రయివేటు పాఠశాలలుగలవు ఇంకేమి చెప్పాలి. అని ఆ బిడ్డల తండ్రి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పెను.

ఆంధ్రనాయకులు ఏకంకావాలి

రాజ్యాంగ పరిషత్సభ్యురాలు శ్రీమతి రుక్మాబాయిగారు ఇట్లు చెప్పిరి:—ఈ విషయములో అయినా ఆంధ్రనాయకులు నడుమనూ ఒక్కటిగా కార్యక్రమము నిర్ణయించరు లేరు. ఇది స్వల్పమని తోసివేయతగినదికాదు. స్వల్పాలపై శ్రద్ధ పెంచినచో పెద్దవిషయాలపై మనమూ ఆసలు బాధపడ నవసరములేదు. స్వల్పాలనే నిర్లక్ష్యముచేసిన తేపు భాషాప్రాతిపదిక విచారణ సంఘముముందుట మనము ఒక్కనిని లెక్కచేయలేకపోవలేము. ఒక్కనివలె పనిచేయుచు ఇంతకంటె చక్కని అవసరాలు. ఇదే నా ఖండితాభిప్రాయము. విద్యామంత్రి దాడిని ఎదుర్కొని తీరవలెను."

నైజాం సైన్యంలో రజాకార్ల చేరిక

త్వరలో సంస్థాన ప్రభుత్వ ఉత్తర్వు

బొంబాయి, జూన్ 24: రజాకార్లను నైజాం సాయుధసైన్యములలో ఒక భాగముగా చేర్చివేయుచు నైజాం ప్రభుత్వము ఒక ఆర్డినెన్సును జారీ చేయుటకు నిశ్చయించినట్లు "సేమనల్ స్టాండర్డు" (బొంబాయి) పత్రిక బొంగాబాదు విలేఖరి గ్రాసినాడు. అంతటితో రజాకార్ సంఘం అనధికార సైన్యముగా కాక ప్రభుత్వ సైన్యముగానే పరిగణింపబడునట.

నైజాం ప్రభుత్వము సంస్థాన కాంగ్రెసు సంఘమును నిషేధించి కాంగ్రెసు సభ్యులను, కాంగ్రెసు పాలుభూతి పరులనుగూడ అరెస్టు చేయునని ఆ విలేఖరి తెలుపుచున్నాడు. సంస్థానము నుండి వచ్చే వార్తలన్నిటికి అధికారుల పెన్సారుకూడ అమలు జరుగవచ్చునని తెలియుచున్నది.

ఇండియా ఖండన

బొంబాయి, జూన్ 24: నీటిని శుద్ధపరిచే క్లోరాన్ అనే రసాయనద్రవ్యము, ఇతర వైద్య సామగ్రులు, ఉప్పు మున్నగు వానిని హైదరాబాదు సంస్థానమునకు పోనీకుండ రాష్ట్రప్రభుత్వములు నిరోధించుచున్నవని నైజాంప్రభుత్వం చేసిన నిరాధార ప్రకటనను భారతప్రభుత్వము నేడొక ప్రకటనలో ఖండించుచున్నది. ఇటీవలనే ఆయా పదార్థములు హైదరాబాదుకు పంపబడినట్లు భారత ప్రకటన తెలుపుచున్నది.

కొల్హాపూర్ ప్రజాపరిషత్తు హెచ్చరిక

కొల్హాపూరు, జూన్ 24: తాము కోరిన కోర్కెలకు 15 రోజులలోగా కొల్హాపూర్ ప్రభుత్వం అంగీకరించక పోతే సత్యాగ్రహం ప్రారంభించవలెనని కొల్హాపూరు ప్రజాపరిషత్తు ఒక అంటిమ వార్తను అందజేసినది.

(1) మాధవరావుబగల్, తదితరరాజకీయ నాయకులను విడుదల చేయవలెను (2) అమలులో ఉన్న 144 వ సెక్షనును తొలగింపవలెను. (3) రాజకీయ బైదీలకు క్షమాపణ మీయవలెను. (4) ఒక తాత్కాలిక ప్రభుత్వము నేర్పరుపవలెను. (5) వచ్చే డిసెంబరులోగా కొల్హాపూరు శాసనసభకు ఎన్నికలు జరుపవలెను. (యు. ప్రె.)

బొంబైలో వి. పి. మీనన్ కార్యక్రమం

బొంబాయి, జూన్ 24: ఇండియా హైదరాబాదు సరిహద్దులలో రజాకార్ దాడుల వలన కష్టపడుచున్న ప్రజల ఆస్తి పాస్తులకూ, ప్రాణములకు ప్రమాదము వాటిల్లకుండా తీసుకోవలసిన చర్యలనుగూర్చి సంస్థానాధికారి కార్యదర్శి వి. పి. మీనన్ బొంబాయి చిప్పాయిలు బొంబాయి ప్రజానాధి, ఉగలేక ఉద్యోగులతో చర్చలు జరుపునని తెలియుచున్నది. యీ సందర్భములో మద్రాసు, నాగపూరుకూడా చర్చించి, పి. పి. మీనన్ ఆయా ప్రధానులతో చర్చలు జరుపుచున్నవని ఆశింపబడుచున్నది.

కృష్ణాజిలా మేజిస్ట్రేటుకు మదరాసుప్రభుత్వం తాఖీదు

మదరాసు, జూన్ 25: హైదరాబాదు సైనికులు రజాకార్లు, ఇండియన్ యూనియన్ ప్రాంతములమీదికి దాడులు జరిపితేమన పైనికులుగాని, స్పెషల్ పోలీసులుగాని దుర్యోగించను, జెనాకకు తరుమగొట్టుచు నైజాం సంస్థానంలోపలికి ప్రవేశించుచున్నవని ఇండియా ప్రభుత్వము తెలిపియున్నప్పటికి మన స్పెషలు పోలీసులు సైనికులు యి రేకల జరుపుచున్నదాడులలో వారిని అవిధంగా తరిమివేయుటకు కారణము తెలుపవలసినదిగా మదరాసు ప్రభుత్వం, కృష్ణాజిల్లా మేజిస్ట్రేటును ఆదేశియున్నట్లు తెలుస్తున్నది.

ఖాదీ ప్రయివేటు వ్యాపారం

టి. వి. పెద్దిరాజుగారి ప్రకటన

మదరాసు, జూన్ 24: ఆంధ్రరాష్ట్ర ఖాదీఉత్పత్తి విక్రయదారుల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. వి. పెద్దిరాజుగారి ప్రకటన వ్రాసిరి: ఖాదీ ప్రయివేటు వ్యాపారమును ప్రభుత్వమువారు నిషేధించినవారని ప్రచురింపబడినవిషయమునుగూర్చి అధికారులు తెలుసుకొనగా ఆ ప్రకటనలోని అంశములు ప్రభుత్వము నిగ్రహించి నవికావని తేలినది. శుద్ధపు ఆర్థికవృద్ధి నిమిత్తం ప్రయివేటు వ్యాపారమునుకూడ ప్రోత్సహించుట అవసరమనియు, న్యాయముగా వర్తించువారికి అనుమతి ప్రసరుగాసంగడచ్చునవియు, మిగిలినవారి వ్యాపారమును నుగించుకొనుటకు కొంతవ్యవధి యివ్వవలెననియు, ప్రభుత్వమునకు నివేదించినాను. ఈ విషయమై ప్రభుత్వము త్వరలో ఒక ప్రకటన చేయనున్నదని తెలియవచ్చినది.

గాంధీజీ హత్యకేసు విచారణ

అలీఘర్ (న్యూఢిల్లీ) జూన్ 25: గాంధీజీ హత్యోపదేశ సందర్భములో, ప్రాసిక్యూషన్ మొదటి సాక్షిగా ఉత్తరదస్తూరులదంక్ విచారణ ముగిసిన తరువాత, రెండవ సాక్షిగా, పరీక్ష హిందూ హోటల్ యజమాని రామలాల్ విచారణ నిన్న జరిగెను.

1948 జనవరి 17 వ తేదీన ముగ్గురు వ్యక్తులు తన హోటలకువచ్చి రిజిస్టరు చేసుకొనరని, వారు ముగ్గురు తమ పేర్లు బి. యం. న్యాస్, మదన్‌లాల్, అప్టేలకు అని తెలియజేసిరని రామ్‌లాల్ చెప్పుడించెను.

వారు ముగ్గురిలో రెండవవియినా ముగ్గు పట్టగలవా అని అడుగగా రామ్‌లాల్ ముద్దాయిలున్న బోనుకడకు వెళ్లి, కాస్త వారి కేసు దస్తావేజులలో పాస్పోర్టుల గుర్తుపట్టెను. తన హోటలలో చేర్లను రిజిస్టర్ చేసుకున్న ముగ్గురిలో యిద్దరు వీరేనని చెప్పెను. తరువాత దాఫ్తారీ, అమ్మేకర్‌ను క్రాస్‌క్వెస్టరుపర్చించి, మూడవ వ్యక్తి యితనేనా అని రామ్‌లాల్‌ను అడుగగా అవునని రామ్‌లాల్ సమాధానమిచ్చెను. ఈ ముగ్గురు జనవరి 17 నుంచి 20 వ తేదీలకు తన హోటలలోనే బస చేసినట్లు రామ్‌లాల్ తెలియజేసెను. "ఈ ముగ్గురు మీ హోటలలో ఉంటగా, వీరి కోసము యెవరైనా వచ్చిరా?" అని ప్రశ్నించగా ఒక వ్యక్తివచ్చెని సెప్పి, ఆ వ్యక్తి గోపాల్‌గాడ్సేయేనని రామ్‌లాల్ గుర్తుపట్టెను.

రామ్‌లాల్ సాక్ష్యం పూర్తికాకమునుపే, క్రాస్‌విచారణకోసం వాయిదా పడినది.

ప్రాసిక్యూషన్ రెండవ సాక్షి మేడ్ హిందూహోటల్ మేనేజరైన రామ్‌లాల్ విచారణ తిరిగి యీరోజు (25 తేదీ) ఉదయం 10 గంటలకు ప్రత్యేక న్యాయమూర్తి ఆత్మచరణ్‌గారి సమక్షములో ప్రారంభమయ్యెను.

మదన్‌లాల్ పాహ్వా, కాశ్మీర్, తన హోటలలో జనవరి 17, 18, 19 తేదీలలో బసచేసిరని, కాశ్మీర్, విన్టర్స్ పుస్తకములో వ్యాస అనే పేరుతో సంతకం చేసెనని రామలాల్ తెలియపర్చెను.

"మన యిగ్రుగు, మదన్‌లాల్, కాశ్మీర్ (న్యాస)హోటలలో బసచేయుచున్నసమయమున, హోటలలో 7 గురు పనివారున్నారు. ఈ 7 గురిలో రామసింగ్ అనే వాడికి వ్యాస తన బట్టలనయిచ్చి ఉ

రేడియోలో ప్రతిదానికి
16 MM సౌండ్ ఫిల్మ్ ప్రొజెక్టర్లు సహా
ఎలెక్ట్రికల్‌లో ప్రతిదానికి

REL

స్టాకు నుండి సప్లయి చేయబడును
ఇంకా కొన్ని ఆంధ్ర ఫయర్ మైక్రోఫోన్లు, కాడ్ స్పీకర్లు
ఏ ఎ హెచ్ స్విచ్ బాక్సులు AVO మైనర్స్ ఎలెక్ట్రికల్ మీటర్లు,
ఇంకా ఉత్తమమైన రేడియోలు

కాలోనెట్ — 6 వాల్వు — ఏ సి
స్టూడెంట్ వాన్గార్ — బ్యాటరీ-ఏ సి/డి సి
మోనార్క్ — ఏ సి/డి సి
మర్క్యూరి — ఏ సి/డి సి
— 5 వాల్వు —
వ్యాపారస్తులకు ప్రత్యేక మరతులు

రేడియో అండ్ ఎలెక్ట్రికల్సు లిమిటెడ్
1/9 బి, మౌంట్ రోడు - మద్రాసు 2
Grams RELMER — ఫోన్ : 84248

ఏజంట్లు కావలెను

కర్పూర (వైటబుల్ ఆయిల్) ఆగ్మార్కు కనిష్ఠ పద్ధతిపై
ఆంధ్ర జిల్లాలలో ప్రతి పట్టణమందూ ఏజంట్లు కావలయును
వివరములకు —
ములకలాస్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని,
ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా)

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17

శ్రీమద్భగవద్గీత (తెలుగు)
(వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)
చతుర్థ ముద్రణము వెల రూ 4-0-0
(ప్యాకింగు పోస్టేజి రూ 0—8—0)
సంస్కృతమూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము గీతాధ్యయనము చేయు వారికి మిక్కిలి ఉపయుక్తమైనది ఖర్చు రైంపు
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7 తంబుచెట్టి వీధి — జి టి మదరాసు

క్రొత్త గిబ్స్ డెంటిఫ్రిస్
★ క్రొత్త అభివృద్ధిచేయబడిన సువాసన
★ క్రొత్త ఆకర్షకమైనటువంటి రంగు డబ్బాలు
పోమోటకు గట్టిగా పట్టుటమును వారినవో అవి ఇగుర్లకు హాని కలిగించను మరియు పంటిని అఱుగగొట్టును మరుగునపరచి మెత్తగానున్న గిబ్స్ డెంటిఫ్రిస్ నూటికి మారువంతులు సురక్షితమైనది పళ్లు కీణింపకుండయుండుటకు ఇది సహాయపడును మరియు నోటికి స్వాసమునకు ఇంపైన వాసనను చ్చును
పళ్లను తళతళమని మెఱసేటంత తెల్లగా శుభ్రపరచును!
GD 19-18 TL

'రామపాదసాగర్ నిర్మాణాంతరంగానే కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు సాధ్యంగాదు'

రాజ్యాంగపరిషత్తు ఆంధ్రసభ్యుల కర్తవ్యాన్ని వివరిస్తూ సర్ యస్.వి.రామమూర్తిగారి ప్రకటన

మదరాసు, జూన్ 24 "రామపాద సాగరు స్కీముగూర్చి పరిశోధించవలసిన వివరాలన్ని పరిశోధింపబడినవనీ, ఇంజనీరు నిపుణులు తెలిపారి వెంటనే పని ప్రారంభింపవచ్చు అడ్మినిస్ట్రేటివు శాంక్షను యిచ్చి, రూ 50 లక్షలు ఖర్చు మంజూరు చేయడమే తడవుగా నుంది ఇది ఆలశ్యం చేసినచో కేంద్రప్రభుత్వంవారిచ్చే ద్రవ్యం "ఇతర ప్రాంతాలకు పోయి ఇనుము సిమెంటు ప్రయారిటీలు మన కాలస్యమగును కనుక రాజ్యాంగపరిషత్తు ఆంధ్రసభ్యులు శ్రద్ధ వహించాలి"

అని సర్ యస్.వి. రామమూర్తిగారు ఉదయపూట రాజప్రముఖ్ సంహాదాను కేంద్రప్రతుర్వం వచ్చి పైన్నువచ్చిన ఉపన్యసించుచున్నారు మా ప్రతినిధి సందర్శింపగా తెలిపిరి

రామపాదసాగరం ప్రాజక్టు ప్రారంభించిన, మాజీప్రభుత్వ ప్రధాన కార్యదర్శియగు సర్ ఎస్ వి రామమూర్తిగారు సెలవుపై మదరాసువచ్చి 3 వ తేదీ తిరిగి వెళ్ళవలసియున్నను ఉదయపూరలో అర్జంటుపనియున్నందున, వారంరోజులు ముందుగానే తమ పదవి వదలిపోవుచున్నారు వీరు యీ వారం, మదరాసు మంత్రి భక్తవత్సలంగారితో పై ప్రాజక్టుగూర్చి చర్చించిరి "ప్రాజక్టు పని వెనుకబడుతోందని ప్రబలమయిన వదంతిగా నుంది పోలీసరంలో ఉద్యోగ సిబ్బందినికూడా తగ్గించేసున్నారుట మంత్రిగారితో చర్చాంతరం యీ ప్రాజక్టు పని ఎప్పటిలో ప్రారంభింపబడగలదని మీరనుకుంటారు తమరు ప్రారంభిస్తారా నిలిపేస్తారా?" అని అడుగగా సర్ రామమూర్తిగారు వెంటనే, "నిలిపేయడం అన్నది ఎన్నటికీ జరుగదు ఈ యేడాదికాకుంటే వచ్చే ఏడాదిలోగానే నా పని ప్రారంభంకాగలదని నాకు పూర్తిగా నమ్మకంగలదు," అని చెప్పిరి

"ఇంజనీరింగు నిపుణుల అభిప్రాయం ప్రకారం స్కీములో పరిశోధింపదగ్గ వివరాలన్నీ పరిశోధింపబడినవి పని వెంటనే ప్రారంభింపవచ్చును ఇంతవరకు ఆలశ్యమగుటకు కారణము, హైదరాబాదు ప్రభుత్వం 1946 సం॥ న మనమంత్రులతో అంగీకరించిన ఒప్పందిక దృఢపరచుకు జవాబు వ్రాయకపోవుటే ఆ జవాబుకూడ త్వరలో రాగలదని ఆశింపచ్చును"

ప్రస్తుత హైదరాబాదులో ప్రస్తుతమున్న పరిస్థితులలో అట్టి ఆశ కలకాలంలేదు త్వరలో జవాబు రాకుంటే, ప్రాజక్టుపని నిలిచిపోవలసిందేనా?

సర్ ఎస్ వి హైదరాబాదు జవాబు కోసం ఏ కొద్ది వారాలో నెలలో ఎదురు చూడవచ్చు కాని ఎల్లకాలం ఎదురు చూడ వసరంలేదు కేంద్ర ప్రభుత్వం వారి ఋణం తప్పక వచ్చునను ధైర్యంతో, వెంటనే అడ్మినిస్ట్రేటివు శాంక్షనే యిచ్చి ప్రారంభపనులకు రూ 50 లక్షలు ఖర్చు మంజూరు చేయవచ్చును అట్లా చేసినచో హైదరాబాదునుండి జవాబు వచ్చేవరికి యీ పాలాంతంలోనే అసలుపని ప్రారంభింపవచ్చును స్కీము యీ పాలాంతంలో ప్రారంభింపబడకున్నచో వచ్చేయేడు తిప్పక ప్రారంభింపబడగలదు కాని, ఒక యేడాది ఆలశ్యమవగా రూ 30 కోట్ల విలువగల ఒక పాలపంట నష్టమగును మనకెక్కడ యింతనష్టం భరింపజాలదు

కృష్ణా పెన్నారు ప్రాజక్టు

"ఈ స్కీము ముందుగా పూర్తి చేయుట యింకాకందుకుగూడ చాల అవసరం కృష్ణా-పెన్నారుస్కీము ప్రారంభించుట దీనపై జాధార పడియున్నది కృష్ణ గుంటూరు జిల్లాలలో కృష్ణనది నీరుతో యిప్పుడు సాగగుచున్న భూములు గోదావరినీరుతో పాగు చేయించితేగాని కృష్ణనదినీరు యింకా దక్షిణంగానున్న నెల్లూరుజిల్లా కుపయోగపడవు రామపాదసాగరం స్కీముక్రింద కృష్ణజిల్లాలో 10 లక్షల యకరాల రెండోపంటకు నీరు లభించును, , ప్రాతకృష్ణ ప్రాజక్టుక్రింద సాగగునని అంచనావేసిన 6 లక్షల ఎకరాలలో 4 లక్షలకు రూ ప్రాజక్టు నీరు సరిపోవును

"రామపాదసాగరం స్కీము వెంటనే ప్రారంభించుటకు మదరాసు ప్రభుత్వం వారు చర్య తీసుకొనుటకు యింకో ముఖ్య కారణం గమనించు కేంద్రప్రభుత్వం వారయిన్నగల ద్రవ్యం, మనం ఆలశ్యం చేసి వెచ్చో ఇతర ప్రాంతాల స్కీములకు ప్రత్యేకించి యుంచేదరు అప్పుడు ఉక్కు సిమెంటు యంత్రసామగ్రి మున్నగువాటికి ఉండవలసిన ప్రయారిటీ (ముందుగా పొందే సౌకర్యం) తొలగిపోవును

ఏడాదిలో ఆంధ్రరాష్ట్రం

ఆంధ్రరాష్ట్రం వచ్చే రకు యీ ప్రాజక్టుపని ప్రారంభించే ఉద్దేశం మదరాసు మంత్రి స్థానికి లేదను సందేహం చెలిబుచ్చే పరికి సర్ రామమూర్తిగారు ఆంధ్రరాష్ట్రంగూడ 1949 ఆఖరులోగా రాగలదని శాసు నమ్మమన్నారని యిట్లు చెప్పిరి

"ఈ స్కీముకు ప్రారంభపు పని అంతా పూర్తి అయినందున ఆహారోత్పత్తి అధికం చేయ లసిన అవసరంయెంతో యున్నందునను యిది ప్రారంభించుటకు ఈ ఏడాదియున్న కారణాలు, వచ్చేయేడుండకపోవుటయేనిశ్చయం రాజ్యాంగ పరిషత్తు పథకస్థాయంగు కమిటీయందు యీ స్కీము ఈ సంవత్సరం ప్రారంభించుటకే సభ్యులు సూచన బలపరుస్తారని నమ్ముచున్నాను ఢిల్లీలో రామపాదసాగరం ప్రాజక్టుగూర్చి కొంగా తెలియజేయుటకు పాకూన్య ప్రజకర్థమయ్యే నివేదిక (కరపత్రం) ఒకటి మదరాసు ప్రభుత్వంవారు ప్రకటిస్తే, ఢిల్లీలో యీ ప్రాజక్టుపై కథినమునంగా త్రిప్పవచ్చు"

రామమూర్తిగారు ప్రధాని నెహ్రూగారిని యీ ప్రాజక్టు విషయమై చూడదలచినట్లు చెప్పిరి

పరిషత్తు సభ్యుల కర్తవ్యం

ఆంధ్రరాష్ట్రం యెప్పుడోగా ఏర్పడగలదని యడుగ యిట్లు తెలిపిరి

"పండిత నెహ్రూగారు పట్టాభి పట్టాభిగారు ఉభయులు ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయమై చాల కులభక్తుయింది యితర రాష్ట్రాలవంటిదికాదని అంగీకరించి యుండిరి ఈ ఈ పాలాంతరంలో కాకున్నా వచ్చేఏడాది ఆఖరులోగా ఆంధ్రరాష్ట్రం నిర్మించునని నేను నమ్ముచున్నాను భాషా రాష్ట్ర విచారణ సంఘంవారు మూడవ రాజ్యాంగసవరణ మామోదింపబడు లోపున అందు ఆంధ్రరాష్ట్రం ప్రత్యేకరాష్ట్రంగా చేరుటకు వీలగునట్లు పకాలంలో శిఫారసు చేయకుండినచో రాజ్యాంగ పరిషత్తులోని ఆంధ్రసభ్యులు అట్టినిర్ణయం చేయవలెనని ప్రభుత్వంపై ఒత్తిడికలిగించాలి గత మార్చిలో అసెంబ్లీయందు నెహ్రూగారు చేసిన వాగ్దానంవల్ల ఆంధ్రసభ్యులట్టి ఒత్తిడి కల్గించుటకు పాకుకల్గియున్నారు కనుక ఏది ఎట్లున్నా 1949 ఆఖరులోగా ఆంధ్రరాష్ట్రం రాగలదని తమ దృఢవిశ్వాసమయినట్లు తెలిపిరి

ఆంధ్రరాష్ట్రం చేకూరినాక ప్రాజక్టు 3 సం॥ లలో పూర్తికాగలదని అవకాశం వుంటే తాము స్వయంగా ఆపని పాంతం చేయాలని అభిలాషగలదని రామమూర్తిగారు తెలిపిరి ఉదయపూరులో యిట్టి ప్రాజక్టే "రాణా ప్రతాప్‌సాగర్" చాంబల్ నదిపై కలకట్టిన నియు అది 4 సం॥ లలో పూర్తికాగలదని 200 000 ఎకరాలకు పాగునీరు, 100 000 కి వాట్సు విద్యుచ్ఛక్తి నివ్వగలదని తెలిపి దానికి ఇన్వెస్టుమెంటు పూర్తికాకమునుపే 5 లక్షలు అడ్మినిస్ట్రేటివు శాంక్షను చేసితమనికి ఒరిస్సాలో హీరాకుదు డామురకు, ఇన్వెస్టుమెంటు పూర్తికాకమునుపే ఖర్చాది కేటారని తెలిపి అన్ని పూర్తిఅయిన రామపాదసాగరం పనుకపడుటకు కీలు లేదు తొందరగ పనిజరిపించే బాధ్యత ఆంధ్రశాసన సభ్యులపై గలదని, శ్రీ రామమూర్తిగారు హెచ్చరించిరి

డా॥ కె బి మీనన్‌గారి కార్మిక నియోజకవర్గ సంచారం

మద్రాసు జూన్ 23 అఖిల భారత సోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి డా॥ కె బి మీనన్‌గారు విశాఖ తూర్పు గోదావరి జిల్లాలలో కార్మిక నియోజకవర్గంలో సోషలిస్టు అభ్యర్థి అయిన శ్రీ బి ఎన్ మల్లిఖార్జునరావు గారిని బలపరుచుటకు నేడు బయలుదేరి విశాఖపట్టణం వస్తున్నారు

ఉద్యోగుల మార్పు

డిస్ట్రికల్టరుగా ఆర్ బి కృష్ణయ్యగారు, చిత్తూరు శిస్తత్నింపు స్పెషలు ఆఫీసరు వద్ద అసిస్టెంటుగ నియమింపబడిరి

జెమిని
జ్ఞానసౌందరి



ఇప్పుడు ఆంధ్రదేశమంతా
అన్ని ముఖ్యకేంద్రములలో
ప్రదర్శింపబడుచున్నది
నటులు
పి.కన్నాంబ
యమ్ కే రాధ * వి యస్ సుశీల
టి ఆర్ రామచంద్రన్, యల్ నారాయణరావ్
దర్శకుడు
మురుగదాస

EDUCATIONAL

బిషప్ అజరయ్య స్త్రీల ట్రయినింగ్ స్కూల్, బెజవాడ

సీనియర్ విద్యార్థినులు జూన్ 28 న రావలెను క్రొత్త విద్యార్థినులు, జూలై 1 న తేదీన జాయిన్ కావలెను
దరఖాస్తుపారములు ప్రధానోపాధ్యాయిని వద్ద లభించును ఆంధ్ర దేశపు వెందుకుంటు అన్ని ఎడ్రసులు పంపినచో పూర్తి చేసి దరఖాస్తు పంపుదును.

EDUCATIONAL

బిషప్ అజరయ్య గరల్సు హైస్కూలు, బెజవాడ

1 తరగతి తెరవబడు తేది జూలై 28 సోమవారం ఉదయం 9 గంటలకు రానివారికి సీట్లు రిజర్వు చేయబడవు
2 పైన్నకు పట్టడీచేసిన అభ్యర్థినుల పరీక్ష జూలై 1 తేది ఉదయం 9 గంటలకు ఈ తేది గోపునే అన్ని దరఖాస్తులు స్కూలు ఆఫీసులో జాబులు చేయవలెను పారము హెడ్ మిస్ట్రెస్ వద్ద లభించును

అట్లు, చిత్రనములు

జ్యూస్ జాకెట్టులలో వేయకూడదు గ్లీసు పైపు ఇండియన్ అరగాయని పదములు పూలు చిత్రనములు 10 పేజీలు రూ 4/ అ నాన్న ప్రదర్శ అంపబడు రుగుదు

సర్వాంధ్రరాష్ట్రసిద్ధికి
ఆంధ్రుల అభ్యుదయానికి
మన ఎరిత్రమంగు ప్రొప్రైటరు కావాలి
ఆంధ్రానికి విస్కట్లు పరిశ్రమలో
ఏకైకసంస్థయైన లోటస్ బిస్కట్ కంపెనీ
వారు తయారు చేసిన 10 రకాలవారి
లోటస్ బిస్కట్లు
("స్కూలు" లిస్టు రోరోడ్ నైస్")
కుటి దుటి అనస్థములు
సర్వోత్తర బిలు మిలిటరీ టెండరు
ధరల వివరములకు నేడే వ్రాయుండి

PANDIAN INSURANCE COMPANY

పాండియన్ ఇన్‌స్యూరెన్సు
కంపెనీ, లిమిటెడ్.
(ఇండియాలో స్థాపితము)
అగ్ని మోటారు ప్రమాదముల బీమా
హెడ్డాఫీసు మధుర
ఆంధ్రదేశములో మా కాంట్రాక్టులు ఏజెంట్లు పొందుకొరకు
మా ప్రతినిధి
శ్రీ యమ్యం రమణ, B Sc,
29/108 వెంకటేశ్వర రావు వీధి
గవర్నరుపేట విజయవాడలో
మకాం చేసివున్నారని తెలుపుటకు సంతసించుచున్నాము

అచ్చమైన స్విస్ లివర్ వాచీలు

నెం 10
నెం 20 బి క్రోమియం పెంట్ పెంక్ రేడియం రూ 28 8
నెం 10 మేలిరకం రూ 30 8
నెం 10 బి స్త్రీలకైనది 8 సిస్కేస్ 7 రాళ్లు రూ 36 0
నెం 8 ఎ డిటో 15 రాళ్ల స్టీల్ బ్యాక్ డి 42 0

నెం 4 ఎ
వాటర్ ప్రూఫ్ హైక్లాస్ లీవర్ 15 రాళ్ల క్రోం కేసు స్టీల్ బ్యాక్ రేడియమ్ డు 87 0
డిటో 17 రాళ్ళు లీపడు చోరర డు 85 0
వెండర్ పెకంట్ డు 100 5
స్త్రీలకు-హైక్లాస్ 17 రాళ్ళు మెడిసను అందమైన ఆకారము తళతళ మన్న కుషన్ గ్లాస్ అమ్ప్రకటి

నెం 3
స్పెషల్ క్వాలిటి ఆకర్షణ డిజైను ప్లాట్ 10 పేజ్లువారి రోల్డుగోల్డు కేసు 15 రాళ్ళ లీపడు చోరర డు 85 0

నెం 8 రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్ డు 110 నెం 8 క్రోం స్టీల్ బ్యాక్ డు 83
ఒకసారి 6 వాచీలకు 12½ % డబ్బు అపైన కొనువారికి 20% డిస్కౌంటు యివ్వబడును
OM K & Co (IMPORTERS)
14 /6 Radha Bazar Street Calcutta.

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty St G T Madras.